


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 03RD MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 46 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 03 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 46 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కూకట్‌పల్లిలో విషాద ఘటన

**నవదంపతుల ఆత్మహత్య**

హైదరాబాద్,మే2 హైదరాబాద్ కూకట్ పల్లిలో విషాదం చోటుచేసుకుంది. కార్తీక్(28), మంజుల(27) అనే నవదంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కార్తీక్ ఉరివేసుకోగా భార్య మంజుల పాయిజన్ తీసుకొన్నట్లు సమాచారం. గమనించిన కుటుంబసభ్యులు

➤ 2వ పేజిలో..

# ఉద్యోగుల సంక్షేమంపై సీఎం స్పష్టమైన హామీలు

- పీఆర్సీపై కీలక నిర్ణయాలకు రంగం సిద్ధం
- 100 రోజుల్లో రూ. 6 వేల కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపు
- ఉద్యోగ సంఘాలతో విస్తృత చర్చలు -- నిరసనలు ఉపసంహరణ



హైదరాబాద్, మే 02(అక్షరం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పీఆర్సీ నివేదికను తక్షణమే అందించాలని అధికారుల కమిటీకి ఆదేశించినట్లు వెల్లడించారు. నివేదిక అందిన వెంటనే సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ), ఎంప్లాయిస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సీఎం విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు ఎంపీలు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లు, సంక్షేమ అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. వచ్చే వంద రోజుల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం రూ. 6 వేల కోట్లు విడుదల చేసి చెల్లింపులు పూర్తి చేస్తామని ప్రకటించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. నిధుల వినియోగంలో ప్రాధాన్యతలను నిర్ణయించడంలో ఉద్యోగ సంఘాలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఉద్యోగ సంఘాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు. ఇది స్నేహపూర్వక ప్రభుత్వం అని, ఉద్యోగుల సమస్యల

➤ మిగతా 2వ పేజిలో..



## బీమా రంగంలో వందశాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు

- ఎల్ఐసిలో మాత్రం 20శాతానికే పరిమితం
- చట్టానికి చేసిన మార్పులపై కేంద్రం నోటిఫై

న్యూఢిల్లీ,మే2(అక్షరం న్యూస్) బీమా రంగంలో ఆటోమేటిక్ రూట్‌లో 100 శాతం ఎఫ్‌డీఐ అంటే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ చట్టానికి చేసిన మార్పులను కేంద్రం తాజాగా నోటిఫై చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే, ఎల్ఐసీలో మాత్రం ఈ తరహా పెట్టుబడులు 20 శాతానికి పరిమితమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. దీంతో, విదేశీ పెట్టుబడి దారులు భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీల్లో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే, ఈ పెట్టుబడులకు ఐఆర్‌డీఏ అనుమతులు అవసరమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో తెలిపింది. బీమా కంపెనీల్లో ఆటోమేటిక్ రూట్‌లో విదేశీ పెట్టుబడులను 74 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ పార్లమెంటు గతేడాది కొత్త బిల్లును

➤ మిగతా 2వ పేజిలో..



## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

**ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ లోగో ఆవిష్కరణలో శ్రీధర్ బాబు**

హైదరాబాద్,మే2 (అక్షరం న్యూస్) తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు 'ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ ఇటూ ఇ ' అనే అంతర్జాతీయ వేదిక లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా తెలంగాణలోని వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అంతర్జాతీయ అవకాశాలను అన్వేషించి ప్రపంచ స్థాయిలో విస్తరించే అవకాశాలు కల్పించబడతాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇలాంటి అంతర్జాతీయ వేదికలు వ్యాపారవేత్తలకు, ఎగుమతిదారులకు, యువతకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని

➤ మిగతా 2వ పేజిలో..

## సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

- వేధింపులకు గురిచేయడం సరికాదు
- ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం హితవు



హైదరాబాద్,మే2(అక్షరం న్యూస్) కిందిస్థాయి ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక

➤ మిగతా 2వ పేజిలో..



## అమెరికాలోనే ఇంధన ధరల మోత

**సర్వీసులను నిలిపివేసిన స్పిరిట్ ఎయిర్‌లైన్స్ సంస్థ**

న్యూయార్క్,మే2 (అక్షరం న్యూస్)ఇంధన ధరల పెరుగుదలతో కష్టాల్లో కూరుకుపోయిన అమెరికా విమానయాన సంస్థ స్పిరిట్ ఎయిర్‌లైన్స్ తమ ఫ్లైట్ సర్వీసులు అన్నిటినీ రద్దు చేశామని తాజగా ప్రకటించింది. త్వరలో అన్ని కార్యకలాపాలకు ఫుల్ స్టాప్ పెడతామని శనివారం ప్రకటించింది. ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో ఉన్నామని, ఇంధన ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో మరోదారి లేక ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థ వెల్లడించింది. 'అన్ని స్పిరిట్ ఎయిర్‌లైన్స్ సర్వీసులను రద్దు చేశాము. మా ప్రయాణికులు ఎయిర్‌పోర్టులకు వెళ్లవద్దని సూచిస్తున్నాము' అని ఎయిర్‌లైన్స్ మాతృసంస్థ స్పిరిట్ ఏవియేషన్ హోల్డింగ్స్ ఒక ప్రకటనలో తెలిపింది. కస్టమర్ సర్వీస్ అందుబాటులో లేదని కూడా సంస్థ వెబ్‌సైట్‌లో నోటీసు కనిపించింది. అయితే, ఇప్పటికే టికెట్లు కొన్న వారికి డబ్బుల రీఫండ్ పక్రియను త్వరలో ప్రారంభిస్తామని

➤ మిగతా 2వ పేజిలో..



## పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

- సమాజంలో కొరవడుతున్న ప్రశాంతత
- ఆధ్యాత్మిక చింతనతోనే పరిష్కారం
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నెల్లూరు,మే2 (అక్షరం న్యూస్)పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఎక్కడ చూసినా నేరాలు, ఘోరాలు, అశాంతి కనిపిస్తోందని అన్నారు. ఈ క్రమంలో మనిషి ఆధ్యాత్మిక జీవనం అలవర్చుకోవాలన్నారు. శనివారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం

➤ మిగతా 2వ పేజిలో..

## సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం
- ప్రజలకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి
- ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కవిత



హైదరాబాద్,మే2(అక్షరం న్యూస్) తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు.ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదమైంది. మేం చెప్పే ఉపాధి కల్పన అంటే.. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు. యువత, మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. యువత, మహిళలను

➤ మిగతా 2వ పేజిలో..



## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

➤ 2వ పేజిలో..

# రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం**

సిద్ధిపేట,మే2 రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రుణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు. శనివారం కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్ధిపేట జిల్లాలో ఎక్కడలేని విధంగా బీరప్ప దేవాలయాన్ని అనాడు కేసీఆర్ చాలా చక్కగా నిర్మించారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్‌లో మూగజీవాలకు నీరు, గ్రాసం దొరక్క జీవాలను మేపడానికి ఎక్కడికో వెళ్తుండేవారని.. కానీ కొండపోచమ్మ , మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో నీరు, గ్రాసం కోసం వేరేవాళ్లు ఇప్పుడు మన దగ్గరకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. జీవాలకు నట్టల మందు కూడా ఇవ్వడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చేతకావట్లేదని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలకు రెక్కలు రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములను కోనేవారు, చూసేవారు లేరని హరీశ్‌రావు విమర్శించారు.

# పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

గొలగమూడిలో ఆయన పర్యటించారు. శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామిని ఏడాదిలో ఒక్కసారి మాత్రమే దర్శించుకోవాలని తాను నిర్ణయం తీసుకున్నానని చెప్పుకొచ్చారు. సమాజం గతితప్పినప్పుడే వారిని సరైన మార్గంలో పెట్టేందుకు దివ్య స్వరూపులైన యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి, పుట్టపర్తి సాయిబాబా, షిర్డీ సాయిబాబా లాంటి అవధూతలు భూమిపైకి వచ్చారని ప్రస్తావించారు. ఏదైనా పని చేయాలంటే మనసులో, కుటుంబంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో కూడా శాంతి ఉండాలని సూచించారు. ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.

# బీమా రంగంలో వందశాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు

ఆమోదించిన విషయం తెలిసిందే. సబ్కా బీమా సబ్కీ రక్షా బిల్లు పేరిట ఇన్సూరెన్స్ చట్టంలో సవరణలకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో ఇన్సూరెన్స్ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని అన్నారు. దేశ నలుమూలలకూ ఇన్సూరెన్స్ సేవలు విస్తరిస్తాయని చెప్పారు. ఇప్పటికే విదేశీ పెట్టుబడులకు మార్గాలు ఉన్నప్పటికీ చేయాల్సింది ఇంకా ఎంతో ఉందని కూడా ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. వివిధ కారణాలతో భారత్‌లో భాగస్వామ్య కంపెనీలు లభించక మిన్నకుండి పోయిన విదేశీ కంపెనీలు దేశంలోకి వస్తాయని చెప్పారు. ఇది అంతిమంగా వినియోగదారులకు లాభం చేకూరుస్తుందని మంత్రి అన్నారు. ఈ రంగంలో పోటీ పెరిగి యూజర్లకు ఇన్సూరెన్స్ ప్రీమియంల భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమెరికాలోనే ఇంధన ధరల మోత

కూడా సంస్థ తెలిపింది.

ఇక స్పిరిట్ ఎయిర్‌లైన్స్ కార్యకలాపాల నిలిపివేతపై కంపెనీ అధ్యక్షుడు, సీఈఓ డేవ్ డేవిస్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న సంస్థ పునర్వ్యవస్థీకరణ ఎ÷–లాన్‌పై బాండ్ హోల్డర్స్‌తో మార్చి నెలలో అంగీకారం కుదిరిరిందన్నారు. అయితే, అకస్మాత్తుగా విమాన ఇంధన ధరలు పెరగడంతో పరిస్థితి చేయిదాటి పోయిందని అన్నారు. కంపెనీ కార్యకలాపాలను నిలిపివేయడం మినహా మరో దారి లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. 'వ్యాపారాన్ని కొనసాగించేందుకు వందల మిలియన్ల నిధులు కావాలి. మా వద్ద అంత డబ్బు లేదు. నిధులను సమీకరించే అవకాశం కూడా లేదు. ఇది చాలా విచారకరమైన పరిణామం' అని అన్నారు. ఇరాన్‌తో యుద్ధం మొదలయ్యాక అమెరికాలో విమాన ఇంధన ధరలు రెండింతలు అయ్యాయి. దీంతో, అనేక ఎయిర్‌లైన్స్ ఇప్పటికే ఈ ఏడాది లాభాల అంచనాలను తగ్గించుకున్నాయి. కార్యకలాపాల విస్తరణపై పెట్టుబడులకు కూడా బ్రేక్ చెప్పాయి. అప్పుల భారం, కార్యనిర్వహణ వైఫల్యాల కారణంగా స్పిరిట్ ఎయిర్‌లైన్స్ 2024 నవంబర్‌లోనే దివాలా తీసినట్టు ప్రకటించింది. ఆ తరువాత పునర్వ్యవస్థీకరణ ఎ÷–లాన్‌లో భాగంగా మళ్లీ కార్యకలాపాలను ప్రారంభించింది. కంపెనీని పూర్తిగా గ్టటెక్కించేందుకు మరో ప్రణాళికపై కూడా చర్చలు జరుగుతున్నాయి. సంస్థను ఆదుకునేందుకు ట్రంప్ ప్రభుత్వం శు క్రవారం ఒక ఎ÷–లాన్‌ను ప్రతిపాదించింది. ఇదే తన చివరి ఆఫర్ అని కూడా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. ఈ క్రమంలోనే శనివారం స్పిరిట్ ఎయిర్‌లైన్స్ తమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది.

# సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

వ్యాపారులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రభుత్వాలు భర్తీ చేయని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. . అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18–25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25–45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు. ఇకపోతే తండ్రిగా కెసిఆర్‌ను విమర్శించలేదని, బిఆర్ఎస్ అధ్యక్షుడిపైనే విమర్శలు చేశామన్నారు. తాతు తలపెట్టిన ఐదు అంశాలపై పెద్ద కసరత్తు చేశామని, తమవద్ద ప్రణాళిక ఉందని అన్నారు.

# ఉద్యోగుల సంక్షేమంపై సీఎం స్పష్టమైన హామీలు

పరిష్కారమే ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ప్రభుత్వం, జూన్ 1లోగా హెల్త్ కార్డులను అందజేస్తామని హామీ ఇచ్చింది. ఉద్యోగులు ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కృషి వల్లే సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు చేరుతున్నాయని సీఎం ప్రశంసించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసం తీసుకున్న నిర్ణయాలను సీఎం వివరించారు. ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నామని, బదిలీల వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ముఖ్యంగా టీచర్ల బదిలీల వంటి కీలక అంశాలను ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేసినట్లు తెలిపారు. గత రెండేళ్లలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టడం ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించే దిశగా ప్రభుత్వం కృషి చేసిందని సీఎం పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగావకాశాలను పెంచే చర్యలు కొనసాగుతాయని చెప్పారు.ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల నాయకులు ప్రస్తావించిన పలు డిమాండ్లపై సీఎం సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాలు, ఈ నెల 5న చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాయి. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని నాయకులు తెలిపారు. సీఎం నేతృత్వంలో ప్రభుత్వం ఉద్యోగులకు మద్దతుగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని సీఎం మరోసారి స్పష్టం చేశారు. ప్రభుత్వం, ఉద్యోగులు కలిసి పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు.

## బతుమ్మకుంట ముమ్మాటికీ చెరువే

అక్కడ చెరవు పదెకరాల్లో ఉన్నట్లు నాసా చిత్రాలు ఉన్నాయి

ఎడ్ల సుధాకర్ హైకోర్టుకు వెళ్లడంపై హైడ్రా కమిషనర్ వివరణ

హైదరాబాద్,మే2 హైదరాబాద్ బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన క్రమంలో అందుకు ఆధారాలు లేవని, అయినా చెరువును ఆక్రమించి వ్యవసయాం చేయడం కూడా నేమేనని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫొటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహనీలలో 563/–1తో బతుకమ్మ కుంట ఉందన్నారు. సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముప్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. సీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు.

# సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ఎ÷–లాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్‌లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని.. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు. ప్రతి రెండో మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని.. డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్లు.. గ్రామ సర్పంచ్ నుంచి మొదలు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. 'ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాం. సిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలి. మంత్రి నుంచి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం. ఆర్టీసీ సమ్మెలో కార్మికులు డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూమ్ సమావేశంలోఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీఎంలు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో విషాద ఘటన

వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. మార్చి 8న పెళ్లి జరగగా రెండు నెలలైనా గడవకముందే ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నవదంపతుల మృతితో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కార్తీక్ మార్కెటింగ్ లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. మంజుల హౌస్ వైఫ్. మృతుడు సోదరుడు మాట్లాడుతూ.. ఇద్దరు సూసైడ్ చేసుకోవడం మమ్మల్ని కలిచి వేసింది.. మేము షాక్ లో ఉన్నామని తెలిపారు. కార్తీక్ మంజుల సూసైడ్ ఎందుకు చేసుకున్నారో తెలియదు. కార్తీక్ ఎంత ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయలేదన్నారు. తనకు అరగంట క్రితం పోలీసు నుండి మా సోదరుడు సూసైడ్ చేసుకున్నాడని కాల్స్ వచ్చినట్లు తెలిపాడు. దీంతో ఇంటికి చేరుకుని వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ షిఫ్ట్ చేశాం.. బెడ్ రూంలో కార్తిక్ హ్యాంగ్ చేసుకున్నాడు.. మంజుల పాయిజన్ తీసుకుందని తెలిపాడు. కార్తీక్ మంజుల ఇద్దరు మంచిగా ఉండేవారన్నారు. నిన్న సాయంత్రం వారి ఇద్దరితో మాట్లాడాను వారు మంచిగా మాట్లాడారని చెప్పారు. ఎందుకు సుసైడ్ నిర్ణయం తీసుకున్నారో మాకు తెలియదన్నారు. కారణం ఏంటో అసలు తెలియదు.. పోలీసులు ఇన్వెస్టిగేషన్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. కూకట్‌పల్లి సీఐ శోభన్ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 12 గంటలకు సమాచారం అందింది.. ప్రైవేట్ హాస్పిటల్ వారు మాకు కాల్ చేసి ఇద్దరు సూసైడ్ చేసుకున్న కేస్ వచ్చిందని తెలిపారు. దీంతో మా టీమ్ తో ఆసుపత్రికి చేరుకున్నామన్నారు. ఇద్దరు నవ దంపతులు మృతి చెందారు.. కార్తీక్ బెడ్ రూమ్ లో హ్యాంగ్ చేసుకున్నాడు మంజుల పాయిజన్ తీసుకున్నట్లు ఉందని తెలిపారు. మంజుల తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాదస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇద్దరు నవ దంపతులు ఎందుకు సూసైడ్ చేసుకున్నారో కారణాలు తెలియరాలేదని అన్నారు. ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. కార్తీక్ ఇంట్లో క్లూస్ టీం తో ఆధారాల సేకరిస్తున్నాం.. సూసైడ్ నోట్ లభించలేదని సీఐ శోభన్ తెలిపారు.

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

అన్నారు. తెలంగాణను గ్లోబల్ బిజినెస్ హబ్‌గా నిలబెట్టడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ముందుకు తీసుకెళ్తున్న సందీప్ కుమార్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందిస్తూ, తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చేర్చే మంచి ప్రయత్నమని ప్రశంసించారు. ఈ సిరీస్‌లో భాగంగా మొదటి అంతర్జాతీయ మిషన్ సింగపూర్‌లో మే 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో వ్యాపార అవకాశాలు, భాగస్వామ్యాలు, అంతర్జాతీయ నెట్‌వర్కింగ్, మార్కెట్ అవగాహనపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. తదుపరి దశలో ఇతర దేశాల్లో కూడా ఇలాంటి మిషన్లు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ సిరీస్‌గా విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ (ఇ2ఇ) అనేది అంతర్జాతీయ మార్కెట్లను పరిచయం చేసే ఒక సమగ్ర కార్యక్రమం. ఇందులో బిజినెస్ డెలిగేషన్లు, ఎగుమతి ప్రోత్సాహక పర్యటనలు, విద్యార్థుల గ్లోబల్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ వేదిక స్థానిక ప్రతిభను అంతర్జాతీయ అవకాశాలతో అనుసంధానించే వంతెనగా పనిచేస్తుంది.

## ఓట్ల లెక్కింపులో ఇసి మరో కీలక నిర్ణయం

అదనపు పరిశీలకులను నియిమస్తూ ఆదేశాలు

కోల్‌కతా,మే2 ఓట్ల లెక్కింపు తేదీ సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల సంఘం అదనపు పరిశీలకులను మోహరించింది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న నియోజకవర్గాల్లో మొత్తం 165 మంది ఎన్నికల, 77 మంది పోలీసులను పరిశీలకులుగా నియమించింది. ఓట్ల లెక్కింపు పక్రియ సురక్షితంగా, పారదర్శకంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల ఏర్పాట్లను పోలీసు పరిశీలకులు పర్యవేక్షిస్తారని తెలిపింది. ఈసీఐనెట్ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు పేర్కొంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికి 86 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. మరోవైపు ఓట్ల లెక్కింపు తర్వాత తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇదే జిల్లాలోని ఫల్తాలో వందలాది మంది నిరసన చేపట్టారు. ఈ ప్రాంతంలోని టీఎంసీ కార్యకర్తల నుంచి తమకు ప్రాణ హాని ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తమపై దాడులు చేస్తామని వారు బెదిరించారని ఆరోపించారు.

## మెగా జాబ్ మేళా..

- **మన ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు శుభవార్త..**




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2/ వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తేదీ: 04 మే 2026 న, ఉదయం 9:00 గంటల నుండి ఖమ్మంలోని ఎస్.ఆర్. గార్డెన్స్ నందు మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది. 18 సంవత్సరముల నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగి, టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పీజీ విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను 80 కంపెనీల భాగస్వామ్యంతో 3,200కు పైగా ఉద్యోగ అవకాశాలతో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాలో సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఐటి, ఫార్మా, ఉత్పత్తులు, మార్కెటింగ్, టెలికమ్యూనికేషన్, క్లస్టర్ కేర్ సెంటర్, లాజిస్టిక్స్ మొదలగు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కలవు. కావున ఈ సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులందరూ సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని కలిసిన గోపాల్పేట సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకటేశ్వర్లు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 తల్లాడ (అక్షరం న్యూస్)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సత్తుపల్లి నియోజవర్గ స్థాయి కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండల గోపాలపేట సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకటేశ్వర్లు హాజరై మర్యాదపూర్వకంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను కలిశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆమెకు వివరించి గ్రామానికి అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కోరారు.

## మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు కిన్నెర వెంకన్నను ఘనంగా సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

సుజాతనగర్ : సుజాతనగర్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులుగా ఎన్నికైన సింగభూపాలెం సర్పంచ్ కిన్నెర వెంకన్న ను వారి పంచాయతీ కార్యాలయంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ పసుపులేటి వీరబాబు, మాజీ సోసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ మాజీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, సింగభూపాలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరు సాంబయ్య, రాసబంటి బాబు, నలగొర్ల మల్లయ్య, బత్తుల కేశవరావు, ముత్తిని. వెంకటేశ్వర్లు,చిమట నాగేశ్వరరావు, మెట్టెల సైదుబాబు, సాయిన్ని నర్సింహారావు,పగడాల బాబు,దామర్ల సర్వేశ్వరరావు,బూర్గు ప్రసాద్,ఉగ్గం రమేష్,రాచబంటి కృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు కొమారి రవీందర్, గుగులోతు కోటేష్,తూరుపాక పవన్ మరియు బందుమిత్రులు పాల్గొన్నారు.



# మీ వెంటే మేమున్నాం.. మీ కష్టాలను తీరుస్తాం..



- **బోదులబండ ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి అభయం..**





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

నేలకొండపల్లి : "మీ కష్టాలను వినేందుకు, మీ కన్నీళ్లు తుడిచేందుకే ప్రభుత్వం మీ గడప వద్దకు వచ్చింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు మేము విశ్రమించం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. శనివారం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొని,

### జనంతో నేరుగా మమేకమయ్యారు.

అర్హతే ప్రామాణికం.. రాజకీయాలకు అతీతం..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పదేళ్లుగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించే తమ ప్రభుత్వం 'ప్రజల వద్దకే పాలన'ను తీసుకువచ్చిందని చెప్పారు. "రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మే నెలాఖరులో రెండో దశ మంజూరు చేస్తాం. ప్రతి సోమవారం నిధులు విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తాం" అని స్పష్టం చేశారు.



### భూ సమస్యలకు చరమగీతం..

భూ సమస్యల ద్వారా రైతులు పడుతున్న ఇబ్బందులను రాబోయే రెండు నెలల్లో పరిష్కరించి, రైతులకు మేలు చేకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర్‌తో కలిసి మంత్రి గంటల తరబడి ప్రజల మధ్యే ఉండి వందలాది మంది ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రతి వారం దీనిపై సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు.

# అనర్హులను గుర్తించండి ఏరివేద్దాం....

- **'అక్రిడిటేషన్ల'లో అవకతవకలపై టీడబ్ల్యూజేఎఫ్ ఫిర్యాదుపై మంత్రి పొంగులేటి స్పందన ..**
- **అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ కార్డులు ..**
- **నిబంధనల పేరుతో పెద్దపత్రికలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం..**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2( అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా అక్రిడిటేషన్ల కేటాయింపులో పారదర్శకత లోపిస్తుందని, అనర్హులకు అక్రిడిటేషన్ల జారీకి కొందరు పైరవీకారులు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో అక్రిడిటేషన్ లు ఇవ్వటానికి వీల్లేదని, అనర్హుల జాబితాను తనకి ఇవ్వమని సూచించారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ కొంతమంది వివరాలు అందజేసింది. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు శనివారం మంత్రి పొంగులేటిని కలిశారు. అక్రిడిటేషన్ల ఎంపికలో పారదర్శకత లోపించిందని, ఎంపిక ప్రక్రియ సజావుగా సాగేలా చూడాల్సిన అక్రిడిటేషన్ ల కమిటీలో కొందరు తమకు అనుకూలమైన అనర్హులకు అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ బృందం మంత్రి దృష్టికి తీసుకువచ్చింది. అక్రిడిటేషన్ల ఎంపిక ప్రక్రియను అబాసపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. అనర్హులు (నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ లు) అనేక మంది వివిధ పత్రికలు, వివిధ మీడియా సంస్థల యాజమాన్యాలకు డబ్బులు ముట్టజెప్పి అక్రమార్గంలో అక్రిడిటేషన్ పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపింది. అక్రిడిటేషన్ల ఎంపిక ప్రక్రియ క్రమ పద్ధతిలో కొనసాగలేదని, ముందుగా పెద్ద పత్రికలు, ఆ తర్వాత మీడియం, చిన్న పత్రికలు, ఇండిపెండెంట్ జర్నలిస్టులు ఈ ఆర్డర్ లో ఎంపిక జరగాల్సి ఉండగా, దీనికి విరుద్ధంగా చేశారని పేర్కొంది. పెద్ద పత్రికల విషయంలో సంబంధం లేని సర్టిఫికెట్లను జొప్పించి సర్క్యులేషన్ పేరుతో రక రకాల కొర్రీలు పెడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చింది.

అక్రిడిటేషన్ ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా.. సజావుగా సాగేలా చూడాలని కోరింది. అలాగే ఏ అర్హుడికి అన్యాయం జరగకుండా, అనర్హులకు అక్రిడిటేషన్ ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. రాజ్యసభ సభ్యుడి పి.ఆర్.ఓ, మంత్రుల ఫోటో గ్రాఫర్లు, మంత్రుల పి.ఆర్.ఓ లు, ప్రభుత్వ ఉద్యోగుల భార్యలు, పత్రికల బి.ఎం, జి.ఎం. ఆర్.ఎం ల బంధువులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టుల భార్యలు, పిల్లలు, ఆటో డ్రైవర్లు, పాన్ షాపుల నిర్వాహకులు, అనధికారిక చిట్టీ వ్యాపారం నడిపే, వడ్డీ వ్యాపారాలు నడిపేవారికి కార్డులు జారీ కాకుండా చూడాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఏ ఒక్క అనర్హుడికీ కార్డు జారీ కాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జానీపాషా, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు తురగ ఆర్ మూర్తి, అక్రిడిటేషన్ కమిటీ మెంబర్స్ మధులత, అర్షద్, కొరకొప్పుల రాంబాబు, బాలకృష్ణ, శివారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంచనపల్లి పీఏసీఏస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

- **మక్కల కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి.**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 02:

కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పదిహేను రోజులు గడుస్తున్నప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటి వరకు మక్కల కొనుగోలును ప్రారంభించక పోవడాన్ని నిరసిస్తూ పీఏసీఎస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి మాట్లాడుతూ మక్కల కొనుగోళ్లను ప్రారంభించక పోవడంతో సుమారు400 మంది గత పదిహేను రోజుల నుంచి పీఏసీఎస్ కార్యాలయం ముందు కల్లాలలో మక్కలను ఉదయం ఎండబెట్టడం.. రాత్రి వేళల్లో వర్షం వస్తుందనే భయంతో టార్పలిన్ కవర్లను కప్పుతో ఎండనక.. వాననక రైతులు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మక్కలను కొనుగోలు చేసేందుకు అధికారులు నిర్లక్ష్యంతో పాటు అలసత్వం, పట్టింపులేని వైఖరి అవలంబిస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు మక్కలు కొన గోలు చేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కంద కూరు మల్లేష్, పసుల డానియల్. గుండె సుధాకర్, గొంగళ్ల వెంకటయ్య, నాల్కపల్లి దావీదు, సుద్దాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రమ శక్తీ అవార్డ్ అందుకున్న ఏడుకోల పవన్ కుమార్

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతులమీదుగా స్వీకరణ.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 2/ అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శనివారం హైద్రాబాద్ మంత్రి కార్యాలయంలో ఏడుకోల పవన్ కుమార్ శ్రమశక్తి అవార్డు 2026 ను అందుకున్నారు. మందమర్రి పట్టణానికి చెందిన ఏడుకోల పవన్ కుమార్ మందమర్రి ఏరియాలోని కె.కె 5 గనిలో సీనియర్ మైనింగ్ సర్దార్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత రెండు దశాబ్దాలుగా కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ కార్మిక రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడే సందర్భంగా అందించే శ్రమ శక్తీ అవార్డ్ కు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ అందించే శ్రమ శక్తి అవార్డుకు ఎంపిక చేసినందుకు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు గడ్డం వివేక వెంకట స్వామికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డీఎస్పీ గా పదోన్నతి పొందిన స్వామి ని అభిందించిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

సిసీఆర్ బి ( సిటీ క్రైమ్ రికార్డ్ బ్రాంచ్)

విభాగంలో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ డీఎస్పీ గా ఉద్యోగన్నతి పొందిన

టి.స్వామి ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలిపారు.

## మే 4న ప్రజావాణి కార్యక్రమం రద్దు..

- మెగా జాబ్ మేళా నిర్వహణ సందర్భంగా ప్రజావాణి నిర్వహించుట లేదు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

జిల్లా కేంద్రంలో మే 4న నిర్వహించు మెగా జాబ్ మేళా సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అయ్యో పాపం: రహదారిపై చెల్లాచెదురుగా పడిన మొక్కజొన్న బస్తాలు

- రైతన్న కష్టం.. రోడ్డు పాలైన మొక్కజొన్న బస్తాలు!



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే3(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో విషాద దృశ్యం కనిపించింది. పొగుళ్లపల్లి నుండి ఓటాయికి వెళ్లే ప్రధాన రహదారిపై గుర్తు తెలియని రైతుకు చెందిన మొక్కజొన్న బస్తాలు వాహనం నుండి కిందపడిపోయాయి. బస్తాలు పగిలిపోయి మొక్కజొన్నలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉండటంతో వెళ్లేవారు "అయ్యో పాపం" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రక్తమాంసాలు ధారపోసి పండించిన పంట ఇలా రోడ్డు పాలవ్వడంపై స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ

# సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం...


- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార
- శాఖల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు

ఖమ్మం జిల్లా వైరా నియోజక వర్గ కేంద్రంలో

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల





అభివృద్ధి పనులపై నియోజక వర్గ స్థాయి సదస్సు నిర్వహించారు సదస్సు లో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర్ డిపీఓ రాంబాబు జిల్లా అధికారులు పాల్గొన్నారు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ



ప్రభుత్వం అని అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు రైతుల పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఇబ్బందులు పడవద్దు అని అన్నారు రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం

పనిచేస్తుందని అన్నారు రైతును రాజు చేసేందుకు రైతులకు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా

పథకాలు అమలు చేసింధని అన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అప్పులు తీర్చుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామాలను పట్టణాలను

అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తుందని అన్నారు మరల వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. ప్రతి సమస్యని

పరిష్కరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు కీ అందే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. రైతుల పండించిన



మొక్కజొన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబాద్ ఎంపీ బలరాం నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ,వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, లచ్చి రామ్



నాయక్, డిపిఓ రాంబాబు, డిఎల్పిఓ తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రు నాయక్, జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, బొర్రా రాజశేఖర్,కాపా మురళీకృష్ణ,సుతగాని జైపాల్, ఉంద్రు శ్యాంబాబు,ధర్నా రాజశేఖర్, పమ్మీ అశోక్, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండంలో 100 మెగా వాట్ల

# సోలార్ పవర్ స్టేషన్ ప్రారంభం.. సిఓడి ప్రకటించిన ఎన్టిపిసి

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి రామగుండం మరో మైలురాయిని అధిగమించింది. 2600 మెగావాట్ల థర్మల్ పవర్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఎన్టిపిసి రామగుండంలో మరో 100 మెగావాట్ల సోలార్ పవర్ జనరేషన్ ప్రారంభమైంది. ఇప్పటికే గత పది సంవత్సరాలుగా 10 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్పతి కూడా గత 4 సంవత్సరాలుగా నీ రాటంకంగా జరుగుతోంది. మరో 56 మెగా పట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ పత్తి పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం రామగుండంలో 210 మెగావాట్ల సోలార్ విద్యుత్పతి జరుగుతుంది. థర్మల్ విద్యుత్తు విషయానికొస్తే తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి 1600 మెగావాట్ల విద్యుత్పత్తి జరుగుతుండగా 2600 మెగావాట్ల రామగుండం యూనిట్ పవర్ జనరేట్ అవుతోంది. మొత్తం రామగుండం నుంచి 4410 మెగావాట్ల విద్యుత్పత్తి జరుగుతుంది. త్వరలోనే 76 మెగావట్ల సోలార్ పవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.తెలంగాణలోని రామగుండంలో ఉన్న తన 176 మెగావాట్ల సోలార్ పీవీ ప్రాజెక్ట్ నుండి 100 మెగావాట్ల సామర్థ్యం యొక్క వాణిజ్య కార్యకలాపాలు 2026, మే 2వ తేదీ నుండి అమల్లోకి వస్తాయని ఎన్టిపిసి ప్రకటించింది. ఈ చేరికతో ఎన్టిపిసి మొత్తం స్థాపిత సామర్థ్యం 89,805 మెగావాట్లకు, వాణిజ్య సామర్థ్యం 88,725 మెగావాట్లకు చేరుకుంది. సెబీ రెగ్యులేషన్ 30 నిబంధనలకు అనుగుణంగా చేసిన ఈ ప్రకటన, ఎన్టిపిసి పునరుత్పాదక ఇంధన విస్తరణ వ్యూహంలో మరో మైలురాయిగా నిలుస్తుంది.తెలంగాణలోని రామగుండంలో ఉన్న తన సోలార్ పీవీ ప్రాజెక్ట్ నుండి 100 మెగావాట్ల సామర్థ్యాన్ని విజయవంతంగా ప్రారంభించి, వాణిజ్య కార్యకలాపాలు చేపట్టినట్లు ఎన్టిపిసి ప్రకటించింది. ఇది కంపెనీ పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియో విస్తరణలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. విజయవంతమైన ప్రారంభ కార్యకలాపాల అనంతరం, మే 2, 2026న 00:00 గంటల నుండి వాణిజ్య కార్యకలాపాలు అమల్లోకి వచ్చాయి.రామగుండం సోలార్ పీవీ ప్రాజెక్ట్ మొత్తం 176 మెగావాట్ల ప్రణాళికాబద్ధమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది, అందులో 100 మెగావాట్లు ఇప్పుడు వాణిజ్యపరంగా కార్యకలాపాలు ప్రారంభించినట్లు ప్రకటించబడింది. ఈ దశలవారీ విధానం, మిగిలిన సామర్థ్యం యొక్క అభివృద్ధిని కొనసాగిస్తూనే, పూర్తయిన భాగం నుండి ఆదాయాన్ని ఆర్జించడం ప్రారంభించడానికి ఎన్టిపిసి కి వీలు కల్పిస్తుందిప్రాజెక్ట్ ప్రదేశం: రామగుండం, తెలంగాణవాణిజ్యపరంగా ప్రకటించబడిన సామర్థ్యం: 100 మెగావాట్లుమొత్తం ప్రాజెక్ట్ సామర్థ్యం: 176 మెగావాట్లువాణిజ్య కార్యకలాపాల తేదీ: మే 2, 2026సాంకేతికత: సోలార్ పివిఎన్టీపీసీ మొత్తం సామర్థ్యంపై ప్రభావంఈ 100 మెగావాట్ల సౌర



విద్యుత్ సామర్థ్యాన్ని చేర్చడంతో, ఎన్టిపిసి సామర్థ్య గణాంకాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. కంపెనీ మొత్తం స్థాపిత సామర్థ్యం 89,805 మెగావాట్లకు చేరగా, వాణిజ్య సామర్థ్యం ఇప్పుడు 88,725 మెగావాట్లుగా ఉంది.ఈ సౌర విద్యుత్ సామర్థ్యం యొక్క వాణిజ్య కార్యకలాపాలు, పునరుత్పాదక ఇంధన రంగంలో తన కార్యకలాపాలను విస్తరించడంపై ఎన్టిపిసికి ఉన్న నిరంతర దృష్టిని సూచిస్తున్నాయి. సాంప్రదాయ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని దాటి, స్వచ్ఛ ఇంధన సాంకేతికతలను స్వీకరించే దిశగా కంపెనీ అనుసరిస్తున్న వైవిధ్యీకరణ వ్యూహానికి రామగుండం ప్రాజెక్ట్ దోహదపడుతుంది. ఈ అభివృద్ధి, భారతదేశం యొక్క విస్తృత పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు మరియు దేశంలో అగ్రగామి విద్యుత్ ఉత్పాదక సంస్థగా ఎన్టిపిసి పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా ఉంది.

## అకాల వర్షం తో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలి



భ(ధా(ది కోత్తగూడెంజిల్లా/ గుండాల/ మే3(అక్షరం న్యూస్ )

గుండాల మండలం లోని శనివారం కురిసిన అకాల వర్షం, గాలి దుమారానికి మండల పరిధిలోని చీమలగూడెం గ్రామంలో బొ(ర్రా కాంతారావు ఇల్లు పై కప్పు(రేకులు) మొత్తం లేసిపోయి వారి కుటుంబం మొత్తం నిరాశ్రయులు అయ్యారని, జోగా కృష్ణ, ధనసరి ప్రభాకర్, ఈసం కాంతారావు, మాడె సురేందర్ రైతులకు చెందిన సుమారు 100 క్వింటాల మొక్కజొన్న ధాన్యం మొత్తం తడిసి పోయిందని లింగగూడెం సర్పంచ్ చింతా వెంకటేశ్వర్లు వాపోయారు. ప్రభుత్వం వెంటనే అకాల వర్షంతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో (గామ యువకులు మహిళా తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తుదారులకు మే 6న ఇంటర్వ్యూలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో బ్యాంకు రుణాలు మంజూరు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 6, 2026న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు రామగుండం మున్సిపల్ కార్యాలయంలో బ్యాంకర్ల సమక్షంలో నిర్వహించబడతాయి. అభ్యర్థులు తమకు సంబంధించిన అన్ని అవసరమైన పత్రాలు--- విద్యార్హత సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్, ఫోటోలు తదితరాలతో హాజరుకావాలని సూచించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులు సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## పేదలకు వరం ఇందిరమ్మ ఇళ్ల పథకం ..

- **టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

సుజాతనగర్: మండలంలోని సింగభూపాలెం కు చెందిన మంచినీళ్ల జిన్నుగణేష్ దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై ఆ దంపతులకు నూతన పట్టు వస్త్రాలు పెట్టిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలు కంటూ తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడుపుతు సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందే వాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మరింత మెజారిటీ ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తులని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఏదైనా ఇబ్బంది అనిపిస్తే, మంత్రి పొంగులేటితో మాట్లాడి పరిష్కరిస్తానని సీతారాములు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ మాజీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, సింగభూపాలం గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరు సాంబయ్య, రాసబంటి బాబు, నలగొర్ల మల్లయ్య, బత్తుల కేశవరావు, ముత్తిని. వెంకటేశ్వర్లు,చిమట నాగేశ్వరరావు, మెట్టెల సైదుబాబు,సాయిన్ని నర్సింహారావు, దామర్ల సర్వేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు కొమారి రవీందర్,గుగులోతు కోటేష్ మరియు బందుమిత్రులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన -- ప్రతి వినతికి న్యాయం చేస్తాం...

- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణానికి నిధులు
- నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ..
- భూమి సమస్యలకు 2 నెలల్లో పూర్తి పరిష్కారం..
- నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)





నేలకొండపల్లి: ప్రజల వద్దకే పాలన అందించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం చేపట్టామని, ఇక్కడ ప్రజలు ఇచ్చిన ప్రతి వినతికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బోదులబండ



క్లస్టర్లో 12 గ్రామాలు ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా గత 2.4 సంవత్సరాలలో రేవంత్ రెడ్డి నాయకత్వం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు ప్రారంభించామని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇళ్లులు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణానికి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వ పనితీరు వల్లే ప్రతి ఎన్నికల్లో ప్రజలు అధిక మెజారిటీతో గెలిపిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఇది 5వ ప్రజాదర్బార్ సమావేశమని, ప్రతి సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులే అధికంగా వస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకపోవడం వల్లే ఇందిరమ్మ ఇళ్లకు ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని, తమ ప్రభుత్వం ఇళ్లు ఇవ్వడమే కాకుండా ప్రతి సోమవారం నిధులు విడుదల చేయడంతో ప్రజల్లో నమ్మకం పెరిగిందని తెలిపారు. మే నెలాఖరులో రెండవ దశ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.పార్టీలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, మూడవ, నాలుగవ దశల్లో కూడా ఇళ్లు మంజూరు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.భూమి సమస్యలపై ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొంటూ, గత ప్రభుత్వ ధరణి విధానం వల్ల అనేక సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. రాబోయే 2 నెలల్లో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. భూ భారతి ద్వారా అనేక సమస్యలు ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన వాటిని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.సాదాబైనామా దరఖాస్తులను కూడా పరిష్కరిస్తామని, ప్రభుత్వ భూములను సాదాబైనామా ద్వారా ఆక్రమించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ రోజు ప్రతిష్ఠాత్మకంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, నేలకొండపల్లి మండలంలో ఇది రెండో క్లస్టర్ కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. అందిన ప్రతి వినతిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తామని పేర్కొన్నారు.మంత్రి సూచనల మేరకు కొన్ని సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని, కొన్ని వినతులను 7 రోజుల్లో, మరికొన్నింటిని 3 నెలల్లో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వినతిని పారదర్శకంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ గృహ లబ్ధిదారురాలు పి. శోభ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమకు ఇల్లు



లభించిందని, తమకు స్వంత ఇల్లు ఉంటుందని ఎప్పుడూ ఊహించలేదని తెలిపారు. ఈ రోజు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. తమకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కూడా లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా



అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధగ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యం మొక్కజొన్న కొనుగోలు చేయాలంటూ చేయాలంటూ...

## తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా..

- **తాసిల్దార్ కరుణాకర్ కు వినతి పత్రం..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2/ తల్లాడ (అక్షరం న్యూస్)

ధాన్యం మొక్కజొన్న కొనుగోలు చేయాలంటూ చేయాలంటూ ,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, తాసిల్దార్ కు వినతి పత్రం, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ

ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి మూడు వారాలు దాటినా ధాన్యం కొనుగోలు చేయడం లేదని, గత నెల రోజులుగా రైతులు ధాన్యంఅమ్ముకోవడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు, ఎన్నిసార్లు ధర్నాలు చేసిన మంత్రుల్లో, అధికారుల్లో ఎలాంటి చలనం లేదని, ఇప్పటికే రైతులు దిక్కు లేక 80% ధాన్యాన్ని దళారులకు విక్రయించుకున్నారు అన్నారు,





20% ధాన్యం కొనుగోలు చేయడానికి కూడా కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు, ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే రైతుల నుండి ధాన్యము కూడా చేయాలని వారిని ఇబ్బందులు గురి చేయొద్దని తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు, ఉన్నతాధికారులతో మాట్లాడే సమస్యను పరిష్కరిస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు, కార్యక్రమంలో నాయకులు కళ్యాణం కృష్ణయ్య నల్లమోతు మోహన్రావు అయినాలరామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, కుర్నవల్లి కలకొడుమ నూతనకల్ తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు .. ఎస్పీ రోహిత్ రాజు

- పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో
- 163 బిఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది...




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2( అక్షరం న్యూస్)

ఆదివారం జరిగబోయే నీట్-2026 ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా పరిధిలోని మొత్తం 03 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని,పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు.సింగరేణి ఉమెన్స్ కళాశాల (కొత్తగూడెం),రామచంద్ర డిగ్రీ కళాశాల (లక్ష్మీదేవిపల్లి),సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల (రాజుజూ.జశీశ్రీశ్రీవఞీశీథ్వ) లలోని పరీక్షా కేంద్రాల్లో జరగబోయే ఈ పరీక్షకు జిల్లా నుండి 1048 అభ్యర్థులు హాజరు కానున్నట్లు వెల్లడించారు.

1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.
2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు,ధర్నాలు నిషేధం.
3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## అనారోగ్యంతో వృద్ధుడు మృతి

- నేత్రాలను దానం చేసిన కుటుంబం
- అభినందించిన ఇద్దరు కార్పొరేటర్లు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మారుతి నగర్‌కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మేకల కొమురయ్య (90) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. మృతుని నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపునిచ్చేందుకు ఆయన కుటుంబ సభ్యులు ముందుకు రావడం ఆదర్శంగా నిలిచింది. కొడుకులు లింగయ్య, తిరుపతి, కూతురు మల్లక్క సమ్మతితో నేత్రదానం చేపట్టారు.

సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు ఆధ్వర్యంలో శనివారం ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులు, స్థానికులు రెండు నిమిషాల మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఇద్దరు కార్పొరేటర్లు మేకల సమ్మయ్య యాదవ్, మేకల శారద కుటుంబ సభ్యులను అభినందించి వారికి ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ తరుపున అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం మహత్తరమైనదని, మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని పేర్కొన్నారు. అపోహలను విడిచిపెట్టి ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## గుండెపోటుతో మరణించిన హోంగార్డ్ సురేష్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ కు శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో వైద్యులు ప్రధమ చికిత్స అందిస్తుండగానే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత హాస్పిటల్ లో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నివాళులర్పించారు. ఎల్లప్పుడూ చురుకుగా విదులు నిర్వర్తించే సురేష్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,తదుపరి కార్యక్రమాలను దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు.

# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు..
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్..





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ లో భాగంగా శనివారం సత్తుపల్లి లోని ఎమ్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం రాబోయే పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందిచారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు తదితర కొత్త పథకాల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే మంజూరు చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల



ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయ్యి, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయని,ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించాయని తెలిపారు. నిజమైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అందుతాయని మరెన్నో పథకాలు త్వరలో పేద ప్రజలకు అందుతాయని దీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అన్ని శాఖ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని, ప్రభుత్వ అభివృద్ధిలో మీ అందరి సహకారం ఉండాలని స్థానిక ఎమ్మెల్యేగా నా పూర్తి సహాయ సహకారాలు మీ అందరికీ ఉంటాయని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రయానాబేగం, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్లు ఆనంద్ బాబు, నీరజ, కౌన్సిలర్స్, పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు...

- హౌసింగ్ పీడీ శ్రీనివాస్
- సమగ్ర విచారణలో ఆరోపణలు నిరాధారం..
- అసత్య ప్రచారాలను నమ్మవద్దు..
- పాలేరులో మంజూరైన ఇందిరమ్మ ఇంటిపై
- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ..


ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు చేసినట్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దనీ హౌసింగ్ పీడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏప్రిల్ 29న నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారు నీలమ్మ మాట్లాడిన అంశంపై వివిధ మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలపై లబ్ధిదారుని అర్హతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర విచారణ నిర్వహించారనీ, ఈ మేరకు కూసుమంచి మండల అభివృద్ధి అధికారి టి. జశ్వంత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈలతో కలిసి సంబంధిత లబ్ధిదారు పిల్లి నీలమ్మ ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించి అర్హతలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.విచారణలో లబ్ధిదారు కుటుంబం బీపీఎల్ వర్గానికి చెందినదిగా నిర్ధారించబడింది అని, వారి కుటుంబానికి ప్రస్తుతం ఎటువంటి భూమి యాజమాన్యం లేదని తేలిందన్నారు. ఫీల్డ్ విజిట్ సమయంలో గమనించిన నివాస గృహం గతంలో పాడు బడిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు.ఇందిరమ్మ కమిటీతో పాటు సంబంధిత అధికారుల సిఫార్సుల మేరకు గృహం మంజూరు చేపట్టినట్లు, కుటుంబ నేపథ్యం పరిశీలించగా, పిల్లి మల్లయ్య వృత్తిరీత్యా మత్స్యకారుడు కాగా, నీలమ్మ దినసరి కూలి కార్మికురాలిగా జీవనం సాగిస్తున్నారని తెలిసింది.గతంలో జీవనోపాధి అవసరాల కోసం కొంత భూమిని విక్రయించినట్లు, అలాగే ఒక సంతానాన్ని విదేశాలకు పంపేందుకు కొంత మొత్తం రుణం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందనీ, కుటుంబంలోని కుమార్తె ఇంజినీరింగ్ (ఈఈఈ) పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో లేరనీ తెలిపారు.పై అంశాలన్నింటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, గృహ మంజూరు పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరిగిందని, అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేశారనే ఆరోపణలు అసత్యమని హౌసింగ్ పీడీ స్పష్టం చేశారు.ఇంకా, కుటుంబంలోని కుమారుడు ఉన్నత విద్య కోసం లండన్‌కు వెళ్లిన సందర్భంలో, మొత్తం 16,560 పౌండ్ల ట్యూషన్ ఫీజులో 16,000 పౌండ్లు యూనివర్సిటీ ఆఫ్ సాల్ఫోర్డ్ మాంచెస్టర్ నుండి గ్లోబల్ గోల్డ్ ఎక్సెన్స్ స్కాలర్‌షిప్ రూపంలో లభించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇది విద్యార్థి ప్రతిభను ప్రతిబింబించే అంశమని హౌసింగ్ పీడీ పేర్కొన్నారు.విచారణ సందర్భంగా శ్రీమతి పిల్లి నీలమ్మ మాట్లాడుతూ తాను మొదటిసారి వేదికపై మాట్లాడడంతో పొరపాటు పడ్డానని తెలిపారు. తమ కుమారుడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన తర్వాతే లండన్‌కు వెళ్లారని, కుమారుడిని విదేశాలకు పంపేందుకు రుణం, తమ అత్త మామలకు సంబంధించిన సుమారు 1.25 గుంటల భూమిని అమ్మి బంధువులు డబ్బులు సమకూర్చారని వివరించారు.తమ కుమార్తె ఇంజినీరింగ్ (ఈఈఈ) పూర్తి చేసి ప్రైవేట్ రంగంలో పని చేస్తోందని, ప్రభుత్వ ఉద్యోగంలో లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎన్నో కష్టాలు అనుభవించిందని, కొన్నిసార్లు ఆహారం కూడా లేక ఇబ్బందులు పడ్డామని, భర్త మత్స్యకారుడిగా పనిచేస్తుండగా తాను కూలి పనులు చేసి పిల్లలను చదివించా మని, ఎవరినీ మోసం చేయలేదని, దయచేసి తమపై తప్పుడు ప్రచారం చేయవద్దని ఆమె కోరారు.ఈ విషయంపై అసత్య ప్రచారాలను నమ్మవద్దని హౌసింగ్ పీడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.





## పృథ్వీరాజన్ సుకుమారన్...ఐ నోబడీ




మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, టాలెంటెడ్ నటి పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఐ, నోబడీ.. 'రోషాక్' వంటి ప్రయోగాత్మక చిత్రంతో మెప్పించిన దర్శకుడు నిసామ్ బషీర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే, సినిమా కథాంశం ఒక వ్యక్తి తన అస్తిత్వం కోసం చేసే పోరాటం లేదా రహస్యం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఒక సాధారణ ఉద్యోగి అనుకోకుండా కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ ప్రమాదం నుండి తనను తాను కాపాడుకుంటూనే, తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశంగా కనిపిస్తోంది. ఇందులో పృథ్వీరాజ్ సరికొత్త లుక్, పార్వతి నటన సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ప్రతి సన్నివేశాన్ని తన మ్యూజిక్‌తో ఆయన ఎంతో ఉత్కంఠభరితంగా మలిచారు.

## వారణాసి కోసం జర్మనీలో మహేశ్‌బాబు



రాజమౌళి - మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న 'వారణాసి' కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం మహేశ్ బాబు జర్మనీలోని బ్లాక్ ఫారెస్ట్ లో ఉన్నారు. అక్కడ ఆయన ఫిట్‌నెస్, వెల్‌నెస్ నిపుణులు డాక్టర్ హ్యారీ కోనిగ్ పర్యవేక్షణలో కఠినమైన శిక్షణ పొందుతున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను మహేశ్ స్వయంగా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ట్రెక్కింగ్‌లో ట్రైనింగ్ తీసుకుంటూ వారణాసి కోసం సిద్ధమవుతున్నట్లు క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గ్లోబల్ ప్రేక్షకులను ఆకర్షించడమే లక్ష్యంగా రాజమౌళి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'వారణాసి' సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతోపాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది. 'వారణాసి' కథ కూడా పలు దేశాలతో ముడిపడినది కావడం, కథానాయకుడు ప్రపంచాన్ని చుట్టే సాహసికుడు కావడంతో... మరిన్ని కొత్త దేశాలకు, కొత్త మార్కెట్లకీ ఈ సినిమాని తీసుకెళ్లాలనే ప్రణాళికలు రచిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.

## జూన్ 26న లెనిన్ విడుదల




'ఏజెంట్'వంటి డిజాస్టర్ తర్వాత 'లెనిన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాడు అఖిల్ అక్కినేని. ఇటీవల ఈ చిత్రం గురించి కింగ్ నాగార్జున పాజిటివ్‌గా స్పందించడంతో.. అక్కినేని అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై టాలీవుడ్ వర్గాల్లో ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. ఇది అఖిల్ కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రమవుతుందని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. అయితే లెనిన్ సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ఇప్పుడు తెరపడింది. లెనిన్ వాయిదా పడుతందనే వార్తలు వచ్చినప్పటికీ.. తాజాగా పరిస్థితులు అనుకూలించాయి. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాను జూన్ 4న విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో ఎలాంటి పోటీ లేకుండా జూన్ 26న 'లెనిన్' సోలోగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు మార్గం సుగమమైంది. ఇతర పెద్ద సినిమాల పోటీ లేకపోవడం లెనిన్‌కు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఫ్యాన్స్ నుంచి డబ్బులు గుంజడం సరికాదు

**దర్శకుడు రవిబాబు సంచలన కామెంట్స్**

వైవిధ్యమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే దర్శకుడు రవిబాబు, సినిమా టికెట్ల ధరలు, ఫ్యాన్స్ షోల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వీయ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రేజర్ . ఈ చిత్రం మే 8న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు రవిబాబు. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ డే ఫస్ట్ షోకి టాలీవుడ్‌లో టికెట్ రేట్లు పెంచడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమా విడుదలైన మొదటి రోజు థియేటర్లకు వచ్చే ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయడం చాలా తప్పని తెలిపిన రవిబాబు మొదటి రోజు అభిమానులకు సినిమాను ఉచితంగా చూపించాలని అన్నారు. అభిమాన హీరో సినిమాను భుజాన వేసుకుని మోసేది వారే. అటువంటి వారిపై అదనపు భారం వేయడం సరికాదు అంటూ రవిబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరలు పెంచడం వల్ల సామాన్య అభిమానులు ఇబ్బంది పడుతున్నారని, దీనిని మార్చాలని ఆయన సూచించారు.






## 94 ఏళ్ల వయసు ..సింగీతం మెగాఫోన్

**సింగ్ గీతం మూవీతో మళ్లీ సత్తా చాటేందుకు రెడీ**

భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

# ఆస్కార్ అవార్డుల్లో సరికొత్త నిబంధనలు

### టాలెంట్‌ను ప్రోత్సహిచే విధంగా మార్పులు

ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల 99వ ఎడిషన్ కోసం అకాడమీ సరికొత్త నిబంధనలను తీసుకువచ్చింది. 2027 ఆస్కార్ అవార్డులకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ యాక్టింగ్, అంతర్జాతీయ సినిమాలు, సాంకేతిక విభాగాల్లో కీలక మార్పులు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒకే నటుడు ఒకే జాబితాలో రెండు వేరువేరు సినిమాలకు నామినేట్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ నటీనటులు ఒక విభాగంలో ఒక సినిమాకు మాత్రమే నామినేట్ అయ్యే అవకాశం ఉండేది. దీనివల్ల టాలెంట్ ఉన్న నటులు ఒకే ఏడాది ఎన్ని చిత్రాల్లో గొప్ప ప్రదర్శనలు ఇచ్చినా, ఏదో ఒకదానితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఇకపై ఈ నిబంధనను తొలగించి ఎన్ని సినిమాలకు అయినా నామినేట్ చేసుకునే అవకాశాన్ని అకాడమీ కల్పించింది. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో కూడా అకాడమీ కీలక మార్పులు చేసింది. ఒక దేశం నుంచి ఇప్పుడు ఒకటి కంటే ఎక్కువ సినిమాలు నామినేషన్లకు అర్హత సాధించొచ్చు. అలాగే, కేన్స్ లాంటి ప్రముఖ అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో అగ్ర పురస్కారాలు అందుకున్న సినిమాలు నేరుగా ఆస్కార్ బరిలో పోటీపడే అవకాశాన్ని కూడా అకాడమీ కల్పించింది. మరోవైపు అంతర్జాతీయ సినిమా కేటగిరీలో ట్రోఫీపై దేశం పేరుతో పాటు దర్శకుడి



పేరును కూడా ముద్రించనున్నారు. సినిమా రంగంలో పెరుగుతున్న కృత్రిమ మేధ వినియోగంపై అకాడమీ కఠిన నిర్ణయం తీసుకుంది. రైటింగ్ (స్క్రీన్‌ప్లే) విభాగంలో రచయితలు రాసిన కథలను మాత్రమే పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపింది. ఏఐ సహాయంతో రాసిన వాటిని అనుమతించబోమని వెల్లడించింది. యాక్టింగ్‌లో కూడా కృత్రిమ మేధతో సృష్టించిన సీన్స్, మార్పులు చేసిన ప్రదర్శనలను అంగీకరించబోమని స్పష్టం చేసింది (ంఇజీటiపా ఃజీనిబ ంఎ). నటీనటులు నేరుగా చేసిన ప్రదర్శనలకే అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈ నిబంధనలు అమలుకానున్నాయి. 99వ ఆస్కార్ అవార్డుల వేడుక మార్చి 14న లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరగనుంది.

# వైభవ్ సూర్యవంశీని ఐపీఎల్ నుంచి తొలగించాలి

**ఐపీఎల్ నుంచి తొలగించాలని ఓ యాక్టివిస్ట్ డిమాండ్**

రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని వెంటనే ఐపీఎల్ నుంచి తొలగించాలని ఓ యాక్టివిస్ట్ డిమాండ్ చేశాడు. లేకపోతే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించాడు. 15 ఏళ్ల పిల్లాడు ప్రొఫెషనల్ క్రికెట్ ఆడకూడదని, ఇలా చేయడం చైల్డ్ లేబర్ కిందకు వస్తుందని పేర్కొన్నాడు. వైభవ్ సూర్యవంశీ క్రికెట్‌ను పక్కనపెట్టి చదవుకోవాలని హితవు పలికాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే 12 ఏళ్ల వయసు నుంచే వైభవ్ సూర్యవంశీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు.బిహార్ తరఫున 12 ఏళ్ల వయసులోనే దేశవాళీ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసి ఈ ఘనత సాధించిన అతిపిన్న వయస్కుడిగా వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. ఆ తర్వాత భారత అండర్ 19 జట్టుకు ఎంపికైన వైభవ్.. ఆసియా రైజింగ్ స్టార్స్ టోర్నీలో కూడా బరిలోకి దిగాడు. అండర్ 19 ప్రపంచకప్ ఆడి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.14 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయడంతో పాటు 35 బంతుల్లోనే సెంచరీబాది ఈ ఘనతను అందుకున్న పిన్న వయస్కుడిగా చరిత్రకెక్కాడు. ఇటీవలే 15వ జన్మదినం జరుపుకున్న వైభవ్ సూర్యవంశీ.. ఐపీఎల్ 2026 సీజన్‌లో దుమ్మురేపుతున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లోనే సెంచరీ బాదాడు. 10 మ్యాచ్‌ల్లో 404 పరుగులు చేసి అత్యధిక పరుగుల బ్యాటర్ల జాబితాలో టాప్ 4లో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారాడు. అతను ఆడినా.. విఫలమైనా దేశం మొత్తం చర్చించుకుంటున్నారు. ఐకాన్ ప్లేయర్‌గా ఎదిగిన వైభవ్ సూర్యవంశీపై కన్నడ టీవీ ప్రోగ్రామ్‌లో యాక్టివిస్ట్‌గా పరిచయం చేసుకున్న వ్యక్తి సంచలన వ్యాఖ్యలు చేశాడు. వైభవ్‌ను



ఐపీఎల్ నుంచి తొలగించి స్కూల్‌కు పంపాలని డిమాండ్ చేశాడు.

# బ్యాట్‌తో కుల్దీప్ ముఖంపై కొట్టబోయిన జడేజా..



ఐపీఎల్ 2026లో భాగంగా నిన్న రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సంఘటన జరిగింది. రాజస్థాన్ టీమ్‌కు చెందిన రవీంద్ర జడేజా, ఢిల్లీ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మధ్య ఈ ఘటన జరిగింది. అయితే వీరిద్దరూ కొట్టుకునే స్థాయికి వెళ్లారని చూపరులకు కనిపిస్తుంది. కానీ, అక్కడ జరిగింది అందుకు పూర్తి విరుద్ధం. రాజస్థాన్ రాయల్స్ జట్టు బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో ధ్రువ్ జూరెల్ అవుటైన తర్వాత 12వ ఓవర్‌లో జడేజా బ్యాటింగ్‌కు వచ్చాడు. అదే సమయంలో ఈ విచిత్ర సంఘటన జరిగింది. రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్‌లు ఒకరినొకరు సరదాగా ఆటపట్టించుకోవడం కనిపించింది. ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కుల్దీప్ తన వైపు రావడం గమనించిన జడేజా, తన టీమ్‌ఇండియా పార్ట్‌నర్‌ను భయపెట్టాలనే ఉద్దేశంతో వ్యూహాత్మకంగా బ్యాట్ ఝుళిపించాడు. అయితే, కుల్దీప్ ఏమాత్రం చలించకుండా, జడేజా భుజాలపై చేతులు వేసి తేలికగా నెట్టాడు. జడేజా తన బ్యాట్‌ను అంపైర్‌తో తనిఖీ చేయించుకోబోతుండగా, కుల్దీప్ అతడిని పట్టుకుని మళ్లీ నెట్టాడు. వారి మధ్య జరిగిన ఈ సరదా వాగ్వాదం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇదిలా ఉండగా.. ఈ మ్యాచ్ ద్వారా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు వరుసగా మూడు ఓటముల పరంపరకు ముగింపు పలికి, ఐపీఎల్‌లో తమ అత్యధిక విజయవంతమైన ఛేజింగ్‌ను పూర్తి చేసింది. జైపూర్‌లో 226 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తున్న క్రమంలో, ఓపెనర్లు కేఎల్ రాహుల్, పతుమ్ నిస్సంకల అర్ధశతకాల చెలరేగిన వేళ రాజస్థాన్ రాయల్స్ జట్టుపై ఢిల్లీ ఘనవిజయం సాధించింది. పతుమ్ నిస్సంక 33 బంతుల్లో 62 పరుగులతో ఛేజింగ్‌లో రాజస్థాన్ జట్టుపై అద్భుతమైన ఆరంభాన్ని అందించగా, కేఎల్ రాహుల్ 40 బంతుల్లో 75 పరుగులు చేసి ఢిల్లీని విజయానికి చేరువ చేశాడు. నిస్సంకతో కలిసి 110 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పిన సమయంలో రాహుల్ అతనికి సహకరించినప్పటికీ, నిస్సంక అవుటైన తర్వాత డీసీ ఇన్నింగ్స్‌కు ఎంతో అవసరమైన ఊపునిచ్చాడు. చివరికి, నితీష్ రాణా (33), అశుతోష్ శర్మ (25లి), ట్రిస్టన్ స్టబ్స్ (18లి) అందించిన విలువైన ఇన్నింగ్స్‌తో రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ 50 బంతుల్లో 90 పరుగులు చేసి ఫామ్‌లోకి తిరిగి వచ్చాడు. ఇది ఈ సీజన్‌లో అతని మొదటి యాభైకి పైగా స్కోరు. అదే సమయంలో, డోనోవన్ ఫెరీరా 14 బంతుల్లో 47 నాటౌట్ పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో, బ్యాటింగ్ ఎంచుకున్న == జట్టు 225/6 అనే బలమైన స్కోరును నమోదు చేసింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో 'వేపింగ్' చేస్తూ పట్టుబడి జరిమానాకు గురైన పరాగ్, తొలి రెండు ఓవర్లలోనే యశస్వి జైస్వాల్ (6), వైభవ్ సూర్యవంశీ (4) అవుటైన తర్వాత, ధ్రువ్ జురెల్ (42)తో కలిసి ఇన్నింగ్స్‌ను పటిష్టం చేశాడు.

# చెపాక్‌లో గైక్వాడ్, కార్తిక్ షో..



### ఎల్ క్లాసికోలో మళ్లీ చిత్తైన ముంబై..!

ఐపీఎల్ అభిమానులు ఆసక్తి కనబరిచే ఎల్ క్లాసికో పోరులో మళ్లీ చెన్నై సూపర్ కింగ్స్(జూఖ)దే పైచేయి. వాంఖడేలో ముంబై ఇండియన్స్(వీబఎఘ్రట ×అఒఖ్రుఅం)ను చిత్తుగా ఓడించిన చెన్నై.. ఈసారి సొంతగడ్డపై పంజా విసిరింది. అన్షుల్ కంబోజ్(3-32) బంతితో విజృంభిచగా.. రుతురాజ్ గైక్వాడ్(67 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. ఇంప్యాక్ట్ సబ్ కార్తిక్ శర్మ(54 నాటౌట్)తో అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పి ముంబైని ముంచాడు. ఈ సీజన్‌లో నాలుగో విజయంతో సీఎస్కే ఖాతాలో ఎనిమిది పాయింట్లు చేరాయి.

ఐపీఎల్-19లో చెన్నై సూపర్ కింగ్స్ నాలుగో విజయంతో మురిసింది. చెపాక్ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌ను 159కే కట్టడి చేసిన చెన్నై స్వల్ప లక్ష్యాన్ని ఊదిపడేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(67 నాటౌట్), ఇంప్యాక్ట్ సబ్ కార్తిక్ శర్మ(54 నాటౌట్)లు ముంబై బౌలింగ్ దళాన్ని సమర్ధంగా ఎదుర్కొని గెలుపు పునాది వేశారు. బౌండరీకి తరలించగా 8 వికెట్ల తేడాతో గెలుపొందింది సీఎస్కే.మొస్తరు ఛేదనలో బుమ్రా తన మొదటి ఓవర్లోనే డేంజరస్ సంజూ శాంసన్(11)ను బౌల్ట్ చేసి తొలి వికెట్ అందించాడు. అనంతరం కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(67 నాటౌట్) జతగా ఉర్విల్ పటేల్(26) చెలరేగాడు. 5వ ఓవర్లో 6, 4, 6తో 18 రన్స్ రాబట్టిన ఉర్విల్.. గజన్‌ఫర్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోగా బంతి ఎడ్జ్ తీసుకొని వికెట్లకు తాకింది. పవర్ ప్లేలో 2 వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసిన చెన్నైని గెలిపించే బాధ్యత తీసుకున్నారు గైక్వాడ్, ఇంప్యాక్ట్ సబ్ కార్తిక్ శర్మ(54 నాటౌట్).



పాండ్యా ఓవర్లో మిడ్ వికెట్ దిశగా కొట్టిన సిక్సర్‌తో చెన్నై స్కోర్ వంద దాటింది. ముంబై బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వకుండా అర్ధ శతక భాగస్వామ్యంతో గెలుపు దిశగా నడిపారు. గజన్‌ఫర్ వేసిన ఓవర్లో కార్తిక్ 4, 6, 4తో 14 రన్స్ పిండుకున్నాడు. అదే ఊపులో బౌండరీతో చెన్నైకి ఎనిమిది వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. తొమ్మిది మ్యాచుల్లో రెండింట మాత్రమే గెలిచిన ముంబై ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించే పరిస్థితి తెచ్చుకుంది.

### ఆదుకున్న నమన్ ధిర్

గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదారబాద్‌పై 243 పరుగులు చేసిన ముంబై ఇండియన్స్ చెపాక్‌లో తడబడింది. సొంత మైదానంలో సీఎస్కే పేసర్ అన్షుల్ కంబోజ్(3-32) విజృంభణకు ముంబై స్టార్లు తేలిపోగా.. నమన్ ధిర్(57) సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ రికెల్టన్(37)తో.. ఆపై సూర్యకుమార్ యాదవ్(21)తో కీలక పరగుఉల జోడించి అర్ధ శతకంతో ముంబైని ఆదుకున్నాడు. ఆఖర్లో దంచేస్తాడనుకున్న కెప్టెన్ హార్దిక్ పాండ్యా(18) పెద్ద షాట్లు ఆడలేకపోయాడు. బోల్ట్ సిక్సర్‌తో ముంబై నిర్ణీత ఓవరల్లో 159 పరుగులే చేసింది.

## రిటైర్మెంట్ ఆలోచన లేదు: స్టార్క్

ఐపీఎల్ 2026లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. సుదీర్ఘ విరామం, గాయాల తర్వాత ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ స్టేడియంలో అడుగుపెట్టాడు. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో మిచెల్ స్టార్క్ తన రీ-ఎంట్రీని ఘనంగా చాటుకున్నాడు. రాజస్థాన్ బ్యాటర్లను వణికించి 3 కీలక వికెట్లు పడగొట్టి ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు.అయితే మ్యాచ్ సమయంలో స్టార్క్ బౌలింగ్ చేతికి భారీగా కట్లు ఉండటం చూసి అతని ఫిట్ నెస్ ఇంకా పూర్తిస్థాయిలో లేదని.. త్వరలోనే ఆయన ఆటకు స్వస్తి పలుకుతాడని సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.ఈ పుకార్లకు మిచెల్ స్టార్క్ మ్యాచ్ అనంతరం ముగింపు పలికాడు. తన రిటైర్మెంట్ గురించి వస్తున్న వార్తలపై స్పందిస్తూ.. "ప్రస్తుతానికి నాకు అలాంటి ఆలోచనే లేదు. చేతికి కట్లు ఉండటం చూసి రిటైర్మెంట్ గురించి మాట్లాడటం కాస్త వింతగా ఉంది. నేను ఇంకా ఆ దశకు చేరుకోలేదని భావిస్తున్నాను" అని మిచెల్ స్టార్క్ స్పష్టం చేశాడు. గత కొన్ని నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉండి.. కేవలం ఫిట్‌నెస్, గాయాల నుంచి కోలుకోవడంపైనే దృష్టి సారించానని, ఇప్పుడు మైదానంలోకి తిరిగి రావడం తనలో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని స్టార్క్ కుండబద్దలు కొట్టాడు. 35 ఏళ్ల వయసులో కూడా తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని ఈ సందర్భంగా స్టార్క్ చాటిచెప్పాడు.రాజస్థాన్ ఇన్నింగ్స్ ప్రారంభమైన మొదటి ఓవర్‌లోనే మిచెల్ స్టార్క్ తన సత్తా ఏంటో చూపించాడు. యువ సంచలనం యశస్వి జైస్వాల్ మొదటి రెండు బంతుల్లోనే భారీ సిక్సర్‌తో స్టార్క్‌ను స్వాగతించినప్పటికీ.. స్టార్క్ మాత్రం తడబడలేదు. మూడో బంతికే అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను ఔట్ చేసి ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆ తర్వాత సెంచరీకి చేరువవుతున్న రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్‌తో పాటు రవీంద్ర జడేజా వికెట్లను కూడా తీసి రాజస్థాన్ స్కోరు వేగానికి బ్రేకులు వేశాడు. 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టి తన రాకను ఘనంగా చాటాడు.

## జెమీసన్ ప్రవర్తనపై నెటిజన్ల ఫైర్



ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రతి మ్యాచ్‌లోనూ రికార్డుల వేట కొనసాగిస్తున్నాడు. అయితే దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన లేటెస్ట్ మ్యాచ్‌లో 15 ఏళ్ల కుర్రాడికి ఒక చేదు అనుభవం ఎదురైంది. సాధారణంగా వికెట్ తీసినప్పుడు బౌలర్లు సంబరాలు చేసుకోవడం సహజమే కానీ దిల్లీ పేసర్ కైల్ జెమీసన్ మాత్రం హద్దులు దాటి ప్రవర్తించాడు. తనకంటే సగం వయసున్న వైభవ్‌ను అవుట్ చేసిన తర్వాత జెమీసన్ ఇచ్చిన అగ్రెసివ్ సెండ్ ఆఫ్ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో పెద్ద దుమారం రేపుతోంది. ఒక చిన్న పిల్లాడిపై అంత కోపం చూపించాల్సిన అవసరం ఏముందని నెటిజన్లు జెమీసన్‌ను ఏకిపారేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. మ్యాచ్ రెండో ఓవర్‌లోనే ఈ డ్రామా చోటుచేసుకుంది. జెమీసన్ వేసిన నాలుగో బంతిని వైభవ్ అద్భుతమైన ఫోర్‌గా మలిచాడు. ఆ మరుసటి బంతికే జెమీసన్ ఒక పదునైన ఇన్ స్వింగింగ్ యార్కర్ వేశాడు. ఆ వేగాన్ని అంచనా వేయడంలో విఫలమైన వైభవ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. వికెట్ పడగానే జెమీసన్ ఒక్కసారిగా వైభవ్ వైపు చూస్తూ గట్టిగా అరుస్తూ సెండ్ ఆఫ్ ఇచ్చాడు. ఒక సీనియర్ స్టార్ ప్లేయర్‌ను అవుట్ చేసిన రేంజ్‌లో జెమీసన్ ఇచ్చిన రియాక్షన్ చూసి స్టేడియంలో ఉన్న వారంతా షాక్ అయ్యారు. ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న వైభవ్ కేవలం 4 పరుగులకే వెనుదిరగడం రాజస్థాన్ రాయల్స్‌కు గట్టి దెబ్బే అని చెప్పాలి.ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు దిల్లీ క్యాపిటల్స్ పేసర్ కైల్ జెమీసన్‌కు బీసీసీఐ వార్నింగ్ ఇవ్వడంతో పాటు ఒక డెమెరిట్ పాయింట్‌ను విధించింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీని అవుట్ చేసిన తర్వాత జెమీసన్ అతనికి చాలా దగ్గరగా వెళ్లి అగ్రెసివ్‌గా ప్రవర్తించాడని ఐపీఎల్ అధికారిక ప్రకటనలో తెలిపింది. ప్రత్యర్థి ఆటగాడిని రెచ్చగొట్టేలా లేదా అవమానించేలా ప్రవర్తించడం ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.5 ప్రకారం నేరం కావడంతో మ్యాచ్ రెఫరీ రాజీవ్ సేథ్ ఈ శిక్షను ఖరారు చేశారు. జెమీసన్ తన తప్పును ఒప్పుకోవడంతో పాటు ఈ జరిమానాను అంగీకరించినట్లు సమాచారం.భారత మాజీ క్రికెటర్ ప్రియాంక్ పాంచల్ ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

## రఫ్ఫాడించిన రాహుల్, నిస్సంక



రాజస్థాన్ రాయల్స్?పై దిల్లీ క్యాపిటల్స్ రఫ్ఫాడించింది. గత మ్యాచ్?లో ఆర్సీబీపై 75 పరుగులకే కుప్పకూలిన దిల్లీ రాజస్థాన్?పై పంజా విసిరింది. 226 పరుగుల భారీ టార్గెట్?ను సైతం అలవోకగా ఛేదించింది. ఫలితంగా హ్యాట్రిక్ ఓటముల తర్వాత గెలుపు బాట పట్టింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (75 పరుగులు), పాథుమ్ నిస్సంక (62 పరుగులు) మెరుపు హాఫ్ సెంచరీలతో రాణించడంతో భారీ ఛేదనను దిల్లీ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రాజస్థాన్ బౌలర్లలో రవీంద్ర జడేజా, తుషార్ దేశ్?పాండే, జోఫ్రా ఆర్చర్ తలో 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. కెప్టెన్ రియాన్ పరాగ్ (90 పరుగులు) సత్తా చాటాడు. ధ్రువ్ జురెల్ (42 పరుగులు) రాణించాడు. చివర్లో డొనొవన్ ఫరీర్ (47 పరుగులు, 14 బంతుల్లో) రెచ్చిపోయాడు. దీంతో రాజస్థాన్?కు భారీ స్కోర్ దక్కింది. దిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3, కైల్ జెమీసన్, అక్షర్ పటేల్, నటరాజన్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో దిల్లీ ప్లేఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఆ జట్టు ఇప్పటిదాకా 9 మ్యాచ్?లు ఆడగా నాలుగింట్లో నెగ్గింది. ఐదు మ్యాచ్?ల్లో ఓడింది. 8 పాయింట్లతో ప్రస్తుతం ఆరో స్థానానికి దూసుకెళ్లింది. మరోవైపు, రాజస్థాన్ 10 మ్యాచ్?ల్లో నాలుగో ఓటమితో నాలుగో ప్లేస్?లో కొనసాగుతోంది.

### ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్న కేఎల్ రాహుల్

రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ కేఎల్ రాహుల్ విశ్వరూపం ప్రదర్శించాడు. 226 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఏమాత్రం తడబడకుండా కేవలం 40 బంతుల్లోనే 75 పరుగులు సాధించాడు. తన ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఆయన ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు.ఈ మ్యాచ్‌లో బాదిన 5 సిక్సర్ల ద్వారా కేఎల్ రాహుల్ ఐపీఎల్ చరిత్రలో ఓపెనర్‌గా 200 సిక్సర్ల మైలురాయిని అధిగమించాడు. ఈ ఘనత సాధించిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా ఆయన చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు భారత్ నుంచి మరే ఓపెనర్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. అంతర్జాతీయ స్థాయిలో క్రిస్ గేల్ (326), డేవిడ్ వార్నర్ (210) మాత్రమే రాహుల్ కంటే ముందున్నాడు. ప్రస్తుతం 203 సిక్సర్లతో రాహుల్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.భారత క్రికెట్‌లో అత్యంత నమ్మదగ్గ ఆటగాడిగా గుర్తింపు పొందిన రాహుల్, ఓపెనర్‌గా తనదైన ముద్ర వేశాడు. ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఓపెనర్‌గా 112 మ్యాచ్‌లు ఆడి 50.1 సగటుతో 4851 పరుగులు సాధించాడు. ఇందులో 6 శతకాలు, 39 అర్ధ శతకాలు ఉండటం విశేషం. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 192 సిక్సర్లతో రాహుల్ వెనుక ఉండగా, రోహిత్ శర్మ కనీసం మొదటి ఐదు స్థానాల్లో కూడా లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోనే ప్రతి సోమ వారం ప్రజావాణి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎ ల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాల యంలోనే ప్రతి సోమవారం ప్రజావాణి ని ర్వహించనున్నట్లు ఆర్డీవో ఆర్. ప్రభాకర్ శ నివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్నిశాఖలడివిజన్ స్థా యిఅధికారులు పాల్గొంటారని, ప్రజల నుం డి వచ్చిన వారి యొక్క సమస్యలను విన తులను స్వీకరించి వచ్చిన అర్జీల పరిష్కా రానికి డివిజన్ స్థాయిలోనే తగిన చర్యలు చేపడతామని తెలిపారు.డివిజన్ కేంద్రం లోని వివిధ గ్రామాల ప్రజలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- ఎస్పీ రోహిత్ రాజు
- పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /2 మే/ అక్షరం న్యూస్:
3 మే న జరిగబోయే నీట్-2026 ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా పరిధిలోని మొత్తం 03 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని,పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు.సింగరేణి ఉమెన్స్ కళాశాల (కొత్తగూడెం),రామచంద్ర డిగ్రీ కళాశాల (లక్ష్మీదేవిపల్లి),సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల లలోని పరీక్షా కేంద్రాల్లో జరగబోయే ఈ పరీక్షకు జిల్లా నుండి 1048 అభ్యర్థులు హాజరు కానున్నట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.సభలు, సమావేశాలు, ర్యాలీ లు,ధర్నాలు నిషేధం.పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## గుండెపోటుతో మరణించిన హోంగార్డ్ సురేష్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /2 మే/ అక్షరం న్యూస్:
కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో వైద్యులు ప్రధమ చికిత్స అందిస్తుండగానే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత హాస్పిటల్ లో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నివాళులర్పించారు.ఎల్లప్పుడూ చురుకుగా విదులు నిర్వర్తించే సురేష్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,తదుపరి కార్యక్రమాలను దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## మత్తు నివారణకు పోలీసుల పిలుపు.

రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట/మే 2/ అక్షరం న్యూస్ :- ఇల్లంతకుంట మండల కేంద్రంలో మత్తు పదార్థాల రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల పరుగుపందెం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులు మరియు సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. మత్తు అలవాట్లకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం చట్టరీత్యా నేరమని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు రహిత సమాజ నిర్మాణంలో యువకులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి రాజు, వార్డు సభ్యులు సుమన్, వంశీ, యువజన సంఘాల సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/2 మే/ అక్షరం న్యూస్ :
కొత్తగూడెంలోని ఎస్.సి.బి. నగర్లో, తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధూవరులైనా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి రజాక్,ఫాతిమా ల పెద్ద కుమారుడు పాషా జునైద్ మరియు సఫూర లను ఆప్యాయంగా ఆశీర్వదించి, వారికి పట్టు వస్త్రాలను బహూకరించారు.ఈ సందర్భంగా మంత్రితో లోక్ సభ సభ్యులు బలరాం నాయక్, డా. మట్ట దయానంద్ విజయ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఉప మేయర్ ఎస్.లలిత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్లా మురళి, కంచెర్ల చంద్ర శేఖర్ రావు, చీకటి కార్తీక్, పెద్ద బాబు, కొత్తగూడెం కార్పొరేటర్స్,ఐ.ఎన్.టి.యు.సి నాయకులు,మిత్రులు,శ్రేయోభిలాషులు తదితర ప్రముఖులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /2 మే/ అక్షరం న్యూస్:
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు. యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి, పోషకాహారం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు.అనంతరం దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ రహదారి పూర్తయిన తర్వాత చింతగుప్ప, బురదమడుగు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు గణనీయమైన ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు.ములకపాడు గ్రామంలోని మినీ స్టేడియంలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో కూడిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మినీ ఇండోర్ స్టేడియంలో కల్పించిన సదుపాయాలను జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టులో మంత్రి, కలెక్టర్ కలిసి షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని, మొదటి విడత విజయవంతంగా పూర్తయిందని, రెండో విడతను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు .ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు, విద్య, ఆరోగ్యం, క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల, రహదారి, క్రీడా వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, రవాణా, క్రీడా రంగాల్లో పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ద్వారా జిల్లాలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ పాఠశాలలో సుమారు 2,000 నుండి 2,500 మంది విద్యార్థులు ఒకేచోట విద్యనభ్యసించే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా కొనసాగుతోందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో ఎస్‌పి రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కరెంటు షాక్‌తో మహిళ మృతి



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 02 / అక్షరం న్యూస్ -:
హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ముల్కనూర్‌పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.కొడుకు వల్లపు మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తల్లి వల్లపు సారమ్మ (52) మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో తన ఇంటిలో మోటర్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురయ్యారు.
ఈ ఘటనలో ఆమె రెండు కాళ్లకు తీవ్ర కాలిన గాయాలు, చేతికి గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ కు తరలించారు.ముల్కనూర్ పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాలనీలో విషాద వాతావరణం నెలకొంది.

# ధాన్యం సేకరణలో వేగం పెంచాలి

- ఆర్ డి ఓ: ఆర్ ప్రభాకర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 2/అక్షరం న్యూస్: కొనుగోలుకేంద్రాలకు వచ్చే దాన్యం సేకరణలో వేగం పెంచాలని ఎల్లారెడ్డి ఆర్డీ వో ఆర్ ప్రభాకర్ అన్నారు. శనివారం ఎల్లా రెడ్డి మండల కేంద్రం మాచాపూర్ గ్రామం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహ సిల్దార్ ప్రేమ్ కుమార్ తో కలిసి ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న స్వయంగా మైశ్చర్ మిషన్ ద్వారా ధా న్యం తేమశాతాన్ని పరిశీలించారు. అనంత రం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రై తులు తీసుకు వచ్చినధాన్యాన్ని వెంట వెం టనే తూకం చేపట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం సేకరణ చేయాలని, తూకంచేసిన ధాన్యాన్ని వెంట నే రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ల ని ర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేం ద్రాలలో ట్రాన్స్పోర్ట్ తదితర సమస్యలు స మస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీ సుకురావాలనిఅదేవిధంగా ఈనెలాఖరులో పు ధాన్యం సేకరణ ప్రక్రియపూర్తి చేయాల ని సూచించారు.

# పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు





- ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ సాయం కొండంత అండ
- స్వయం సహాయక సంఘాల రుణాలతో మహిళా సాధికారత సాధ్యం
- నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా
- ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందడమే నిజమైన అభివృద్ధి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/2 మే/ అక్షరం న్యూస్ :

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం చుంచుపల్లి మండలంలోని కమ్మ సత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు సుమారు రూ. 6.22 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ సాయం కొండంత అండగా నిలుస్తోందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 86 మందికి రూ. 86.09 లక్షల విలువైన చెక్కులను అందజేశామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల రుణాలతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆకాంక్షిస్తూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 49 సంఘాలకు రూ. 5.25 కోట్ల రుణాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసా అని, నియోజకవర్గంలోని 72 మంది బాధితులకు రూ. 35 లక్షల విలువైన వైద్య సహాయం మంజూరైందని వివరించారు. ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందడమే నిజమైన అభివృద్ధి అని, అర్హులైన ఏ ఒక్కరూ నష్టపోకుండా పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిధులను మంజూరు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడి కష్టంలో పాలుపంచుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ మధు కమిషనర్ సుజాత సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, మండల అధికారులు పుల్లయ్య, సుభాషిణి, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీ డీవో: తాహెరా బేగం

**బి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 2/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని సో మిరేగడి తండా, లక్ష్మాపూర్ గ్రామాలలో జ రుగుతున్న ఉపాధి హామీపనులను ఎల్లారె డ్డిఎంపీడీవో తాహీర బేగం శనివారం సం బంధితఅధికారులతో కలిసి పరిశీలించారు .ఎండలు దంచి కొడుతుండడంతో ఉపాధి హామీ పనుల కూలీలకు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగేలా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చే శారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత నుండి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలనినీరు అధి కంగాతాగాలనిసూచించారు.ఉపాధి హామీ కూలీల హాజరు పట్టికను పరిశీలించి, పను ల నాణ్యతతో పాటు హాజరు నమోదు సక్ర మంగా ఉండేటట్లు చూడాలని ఫీల్డ్ అసిస్టెం ట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం పీఓ ప్రకాష్ ఏపీఓ తదితరులువివిధ గ్రా మాల సర్పంచులు ఫీల్డ్అసిస్టెంట్లు పాల్గొ న్నారు.

# ఎల్లారెడ్డి మైనార్టీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

**కళాశాల ప్రిన్సిపల్: మొహమ్మద్ షరీఫ్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 2/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలోనాన్ మై నారిటీ విభాగంలో ఐదవ తరగతిలో ప్రవే శాలకు అర్హులైన బీసీఎస్సీఎస్టీ అభ్యర్థుల నుండిదరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠ శాలప్రిన్సిపల్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు అదేవిధంగా మైనారిటీ విభాగంలో ఐదవ తరగతి నుండి 8వ తరగతివరకు మైనార్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు పాఠశాలయందు తమయొక్కదరఖాస్తులు అంద జేయాలనిసూచించారు.ఈనెల7న లాటరీ పద్ధతిలో సీట్లకేటాయింపు జరుగుతుందని ,మరిన్ని వివరాలకు కింది నెంబర్ 9490863874,9014630770 లేదా పని వేళల లో పాఠశాల యందు సంప్రదించాలని తెలి పారు.

# గాలిపెల్లి గ్రామంలో వేసవి క్రీడా శిబిరం



రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట /మే 2 /అక్షరం న్యూస్ :- తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 7వ తేదీ నుండి ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా క్యాంపు ప్రారంభం కానున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు సాన బాబు తెలిపారు. విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ క్యాంపులను నిర్వహిస్తునట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి హాజరై క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని శారీరక దృఢత్వాన్నిపెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రశంస





రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట/మే 2 / అక్షరం న్యూస్:- ఇల్లంతకుంట మండలం వెల్జీపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకి చెందిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా మంద సాహిని 564, కముటం నందిని 560 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు నమోదు చేశారు. విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని గ్రామ ఉపసర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వోరెం రూపాశ్రీ, ప్రధానోపాధ్యాయులు స్వామి రెడ్డి, ఉపాధ్యాయులు హరికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు



రాజన్న సిరిసిల్ల/ ఇల్లంతకుంట / మే 2/ అక్షరం న్యూస్ :- ఇల్లంతకుంట మండలంలోని ఎర్ర నర్సు పల్లె గ్రామంలో భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ నాగేశ్వరావు, స్థానిక ఎస్ఐ అశోక్ పాల్గొని గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న చిన్నా పెద్ద నేరాలను అరికట్టడానికి, అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు కూడా భద్రత విషయాల్లో పోలీసులకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమాచారాన్ని అందించాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన ఉపసర్పంచ్ గడ్డం పద్మను, ఆలయ కమిటీ ని అభినందించారు. భవిష్యత్తులో నేరాల నియంత్రణకు ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాగుల మహేందర్, రహీంఖాన్ పేట గ్రామ ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ,వార్డు సభ్యులు పెద్ది మారుతి, రాగుల నరేష్, కూస రవి,మాజీ సర్పంచ్ కమటం రాములు, బత్తిని మల్లయ్య, గడ్డమీది శ్రీనివాస్, కంకటి ప్రభాకర్, లు పాల్గొన్నారు.

# ముల్కనూర్ మార్కెట్ వద్ద రోడ్డు ప్రమాదం ఇద్దరికి తీవ్ర గాయాలు.



హన్మకొండ జిల్లా/ భీమదేవరపల్లి/మే 02/అక్షరం న్యూస్ –:

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మార్కెట్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన చిట్కూరి అభిలాష్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, ఎదురుగా వస్తున్న మాడుగుల శ్యామ్‌ను అతివేగంగా ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ఒకరికి కాలు విరగగా,మరొకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ముల్కనూర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.ఈ ప్రమాదానికి మద్యం సేవించి వాహనం నడపడం కారణమై ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# గోపాలపుర్ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం

**ట్రాక్టర్‌ను ఢీకొన్న అశోక్ లేలాండ్ -- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు.**





హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 02 /అక్షరం న్యూస్ –:

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి శివారులో గోపాలపుర్ క్రాస్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అశోక్ లేలాండ్ వాహనం డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికుల వివరాల ప్రకారం..వడ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ గోపాలపుర్ క్రాస్ వద్ద మలుపు తిరుగుతుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన అశోక్ లేలాండ్ వాహనం ట్రాక్టర్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో అశోక్ లేలాండ్ డ్రైవర్ కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆకునూర్ గూడెం గ్రామానికి చెందిన బత్తుల నరేష్ (40) తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన నరేష్‌ను వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం కారణంగా కొంతసేపు రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.ఈ ఘటనపై ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే: పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ / మే 2/ అక్షరం న్యూస్:ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ పారదర్శకంగా అందేలా నియోజకవ ర్గ సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ ప ట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ సబ్ క లెక్టర్ ఉమాహారతి అన్నారు.శనివారం స్థా నిక సాయిబాబాఫంక్షన్ హాల్ వేదికగానిర్వ హించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళి క ని యోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభు త్వం పనిచేస్తోందని, క్షేత్రస్థాయిలో ఉన్న స మస్యలను గుర్తించి వాటిని సత్వరమే పరిష్కరించాలనిఅధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల మౌ లిక సదుపాయాలకల్పనకుప్రాధాన్యత ఇ స్తున్నామని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శ కాలకు అనుగుణంగా ప్రగతి ప్రణాళికలను సిద్ధం చేయాలని,అభివృద్ధిపనుల్లోజాప్యం లేకుండా నాణ్యతతో పూర్తి చేయాలనిసూ చించారు.వివిధశాఖలమధ్య సమన్వయం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పే ర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని వివిధ శాఖల ప్ర భుత్వ ఉన్నతాధికారులు, మున్సిపల్ కౌ న్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖేడ్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి.ప్రశాంతి



సంగారెడ్డి జిల్లా/ నారాయణఖేడ్/ మే 2/ అక్షరం న్యూస్: మున్సిపల్ కమిషనర్ గా వి. ప్రశాంతి శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటివరకు నారాయణఖేడ్ ఇం చార్జ్ మున్సిపల్ కమిషనర్ గా విధులు ని ర్వహించిన జగ్జీవన్ మునిసిపల్ కమిషనర్ గా పదోన్నతి పై కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డికి బదిలీ అయ్యారు. నూతన కమిషనర్ వి.ప్ర శాంతి గ్రూప్1 పరీక్షల్లో ఉద్యోగం సంపాదిం చి నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ గా నియమితులయ్యారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సొసైటీ నందు ధర్నా..





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 తల్లాడ (అక్షరం న్యూస్)

ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తల్లాడ తాసిల్దార్ కార్యాలయం ముందు అదేవిధంగా కలకూడిమా సొసైటీ నందు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి ధాన్యం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల రోడ్డు వెంబడి ధాన్యం పోసామని అకాల వర్షాలు వచ్చే సూచన ఉండడంతో ఆందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

10 కేజీల కటింగ్ తీసివేయాలని అధికారులు ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని రైతుల డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కొమ్మినేని ఆదినారాయణ, కొమ్మినేని చిన్న వెంకటేశ్వరరావు, కొమ్మినేని ప్రసాద్, గోళ్ళ నాగేశ్వరరావు, గోళ్ళ వెంకటేశ్వరరావు, (చంటి ) కొత్తపల్లి పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వడ్డే హనుమంతరావు, వడ్డే నరసరావు, ఆదూరి జీవరత్నం, మనుబోలు నరసింహారావు, ఆదూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భీష్మాచారికి “బెస్ట్ సర్వీస్ ఆఫ్ ది ఇయర్ సత్కారం



ఓదెల పెద్దపల్లి మే 02అక్షరం న్యూస్

సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మ చారి కి జిల్లా మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ డాక్టర్ భీష్మచారి బెస్ట్ సర్వీస్ ఆఫ్ ది ఇయర్ 2026 సత్కారం అందించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమానికి ఓదెల సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ హాజరయ్యారు మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాల అండ్ టెక్నాలజీ లో స్మార్ట్ ఎంబీఏ ఫెస్ట్ 2కే 26” ప్రత్యేక కార్యక్రమంలో ,... జిల్లాలో సామాజిక సేవా విభాగంలో అవయవ శరీర దానాలతో పాటు పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చురుకుగా నిర్వహిస్తున్నందుకు గాను” బెస్ట్ సర్వీస్ ఆఫ్ ది ఇయర్ 2026”అవార్డుకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారిని ఎంపిక చేసి , ఈ రోజు కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ద్వారా మారుమూల మండలమైన ఓదెలలో 250 పైన నేత్ర అవయవ శరీర దానాలను చేయించడం, ఉచిత వైద్యశిబిరాలు, రక్తదాన శిబిరాలు చేయడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను ప్రోత్సహించడం, ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు,విస్తర్లు వాడకుండా అవగాహన కల్పించడం , చెట్లు నాటడం,ఎర్త్ అవర్ ప్రోగ్రాం క్రింద విద్యుత్ ఆదా చేయడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం గుర్తించి ఈ రోజు సత్కరించడం జరిగిందని,.. విద్యార్థులకు సమాజానికి స్ఫూర్తిగా ఉన్న వ్యక్తికి ఈ అవార్డు ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం బి ఎ హెచ్ ఓ డి డాక్టర్ కె వెంకటేశ్వర్లు, ఈ ఈ ఈ హెచ్ ఓ డి సదానందం స్టాఫ్ పాల్గొన్నారు.

## పెంచిన వాణిజ్య సిలిండర్ ధర తగ్గించాలి

### ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -02(అక్షరం న్యూస్ ) ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను అమాంతం పెంచుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, చమురు సంస్థలు తీసుకున్న నిర్ణయం సామాన్య ప్రజ లపై యుద్ధం ప్రకటించడమేననీ, కేవలం రెండు నెలల్లోనే సిలిం డర్ ధరను రూ. 1,303 పెంచి ప్రజల నడ్డి విరచడం దారుణమ ని ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు విమర్శించారు. శనివారం మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో మాట్లాడారు.బిజెపి ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర పెంచడాన్ని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .మూడు నెలల్లో మూడుసార్లు పెంచాడాన్ని -“ పేదల,పార్టీ అని అనాల లేక ధనవంతుల పార్టీ అని అనాల” ! తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు .-10 సంవత్సరాల క్రితం ప్రజల్లోకి వచ్చేముందు - విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెస్తానని చెప్పిన మోడీ 12 సంవత్సరాలప్రధాని పదవిలో ఉన్న, ఎందుకు ఈ విషయం ఆలోచించడం లేదని,చిరు వ్యాపారాలను ఇబ్బందులకు గురి చేస్తున్న బిజెపి ప్రభుత్వం గురించి అన్ని వర్గాల ప్రజలు చూస్తున్నారన్నారు .

వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్చేశారు .5 రాష్ట్రాలలో ఎన్నికలు ముగీయగానే అన్ని పెంచాలనే మీ ఆలోచనలను ప్రజలు గమనిస్తున్నారు మీ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ పార్టీప్రజాస్వామ్యబద్దంగా పోరాడుతామన్నారు .హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికిఈ భారం చివరికి సామాన్య వినియోగదారులపైనే పడుతుందని తెలిపారు ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## కుటుంబ ప్రయోజన పథకాన్ని వినియోగించుకోవాలి : ఎంపీడీఓ లచ్చాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ - 02(అక్షరం న్యూస్ )

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బీఎస్) కింద ఆర్థిక సాయం పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ముస్తాబాద్ ఎంపీడీఓ లచ్చాలు శనివారం ఒక ప్రకటన లో తెలిపారుకుటుంబ పెద్ద మృతి చెందినట్లయితే ప్రభుత్వం రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. పథకానికి అర్హత పొందాలంటే మృతిడి వయస్సు18 నుంచి 59 ఉండి, 12 ఏప్రిల్ 2017 తర్వాత మృతి చెంది ఉండాలన్నారు. మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధృవీకరణ పత్రం, వ్యక్తిగత గుర్తింపు పత్రం, రేషన్ కార్డు, ఆధార్ లింక్ చేసిన బ్యాంక్, పోస్టాపీసు ఖాతా పుస్తకం, పాస్ ఫొటోను జత చేసి వీటన్నిటిని మీ సేవ కేంద్రం లో దరఖాస్తు చేసుకున్న తరువాత ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఇప్పటికే ఇతర ప్రభుత్వ భీమా పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు దీనికి అనర్హులని, గ్రామ ప్రజా ప్రతినిధులు అర్హులైన వారికి ఈ సమాచారాన్ని చేరవేయాలని ఎంపిడిఓ కోరారు.

## ఎస్ సి కార్పొరేషన్ లోన్లపై ఇంటర్వ్యూ 82 మంది హాజరు ఎంపీడీవో



ఓదెల/ పెద్దపల్లి మే.02(అక్షరం న్యూస్ )

శనివారం ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆదేశాలతో ఎంపీడీవో అనిల్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు ఇంటర్వ్యూలో దరఖాస్తారుని ఒరిజినల్ సర్టిఫికెట్ మరి దరఖాస్తుదారు ఎంచుకున్న బ్యాంకు ఖాతా జాబితాలను సమకూర్చి బ్యాంకుకు పంపించడం జరిగిందని అన్నారు మొత్తం 114 మంది దరఖాస్తు చేసుకోగా 82 మంది మాత్రమే ఇంటర్వ్యూకి హాజరయ్యారని ఎంపీడీవో అనిల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు తోపాటు కార్యాలయ అధికారులు మరియు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



## రామగుండంలో రైతులకు శాస్త్రవేత్తల మార్గదర్శనం

### 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం విజయవంతం



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 2: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మండలంలోని రామగుండం గ్రామంలో శనివారం నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం రైతుల్లో సాగు పద్ధతులపై చైతన్యం పెంచింది. పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై రైతులకు విస్తృతంగా మార్గదర్శనం అందించారు.

సదస్సులో మాట్లాడిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వి. రత్నాకర్ సేంద్రియ సాగు ప్రాధాన్యతను వివరించారు. యూరియా వంటి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట పంటలు --- జీలుగ, జనుము వంటి వాటిని సాగులో భాగం చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దీర్ఘకాలికంగా దిగుబడులు పెరుగుతాయని తెలిపారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేందుకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ఖర్చులను నియంత్రిస్తూ లాభాలను పెంచుకోవడానికి రైతులు పద్ధతిగా సాగు చేయాలని సూచించారు.

మండల వ్యవసాయ అధికారి (ఇూా) కె. ప్రకాష్ మాట్లాడుతూ, రైతులు కొత్త రకాల విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలంటే క్షేత్ర పర్యటనలు చేపట్టాలని సూచించారు. ఆదర్శ పొలాలను సందర్శించడం ద్వారా అనుభవజ్ఞుల నుంచి నేర్చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్నాకర్, డాక్టర్ యామిని, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో రైతులు తమ సాగు సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో చర్చించి పరిష్కారాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెరగడమే కాకుండా, సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లే దిశగా ప్రోత్సాహం లభించినట్లు అధికారులు తెలిపారు.

## భాగమతి ఎక్స్ప్రెస్ లో ప్రసవం.. తల్లి కూతురు క్షేమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఉదయం ఒక అరుదైన, హృదయాన్ని హత్తుకునే ఘటన చోటుచేసుకుంది. శ్రీమతి సీతాదేవి (25) తన బంధువులతో కలిసి గూడూరు వద్ద బగామతి ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నం. 12578) ఎక్కారు. ట్రైన్ వరంగల్ స్టేషన్ దాటిన తర్వాత ఆమెకు అకస్మాత్తుగా ప్రసవ వేదనలు ప్రారంభమయ్యాయి. పరిస్థితి తీవ్రంగా మారడంతో సహ ప్రయాణికుల సహాయంతో ట్రైన్‌లోనే ప్రసవం జరిగింది. ఆమెకు ఆడ శిశువు జన్మించింది.

తరువాత ట్రైన్ రామగుండం రైల్వే స్టేషన్‌లో ఆగింది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే చేరుకున్నారు. అత్యవసర వైద్య సిబ్బంది రవి, అంబులెన్స్ డ్రైవర్ అనిల్ తల్లి, శిశువుకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వీల్‌చైర్ సహాయంతో అంబులెన్స్‌లోకి చేర్చి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ సురక్షితంగా, ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. అత్యవసర సమయంలో సహ ప్రయాణికులు, అంబులెన్స్ సిబ్బంది చూపిన చురుకుదనం అందరినీ ఆకట్టుకుంది.

## ఐదు శాతం రాయితీ ఆస్తి పన్ను వసూలులో రామగుండం నగరపాలక సంస్థ ఫస్ట్


జ్యోతి నగర్ ఎన్టిపిసి మే2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఐదు శాతం రాయితీతో ఆస్తి పన్ను వసూలు చేయడంలో రాష్ట్రంలోని నగరపాలక సంస్థలలో రామగుండం నగరపాలక సంస్థ 45.33శాతంతో మొదటి స్థానంలో నిలిచింది. ఆస్తి పన్ను చెల్లింపుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరపు ఆస్తి పన్ను పై ఏప్రిల్ 30 , 2026 వరకు 5 శాతం రాయితీ కల్పించిశీది.రామగుండం నగరపాలక సంస్థకు చెల్లించే ఆస్తి పన్ను చెల్లింపుదారుల నుండి ఐదు శాతం రాయితీపై మంచి స్పందన లభించిశీది. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుండి మొత్తం డిమాండ్ రూ. 19.23 కోట్లుగా ఉండగా ఈ రాయితీ తో ఇప్పటి వరకు రూ. 8.72 కోట్లు వసూలయ్యాయని నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ తెలిపారు.ఆస్తి పన్ను సకాలంలో చెల్లించిన వారికి, వసూలు చేసిన సిబ్బందిని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, కమీషనర్ జె.అరుణశ్రీ అభినందించారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిజిపి సీవీ ఆనంద్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజీపీ)గా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ , శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు








## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకి ఘన నివాళి అర్పించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ లో జరిగిన శనివారంమాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. ఈ సందర్భంగా ఆయన భాస్కర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.భాస్కర్ రావు రాష్ట్ర రాజకీయాల్లో చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## తెలగవరం గ్రామన్ని అభివృద్ధి పథంలో దోచుకుపోతున్నసర్పంచ్ భూక్యా కాళోజీ..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 2 /తల్లాడ (అక్షరం న్యూస్)

శనివారం తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవ తో తెలగవరం గ్రామం లో మంజూరు అయినా సైడ్ డ్రెన్ పనులను తెలగవరం గ్రామ సర్పంచ్ భూక్యా కాళోజీపరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలనుండిబీఆర్ఎస్ హయాంలో తెలగవరం గ్రామం లో ఎటువంటి అభివృద్ధి జరగలేదు అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మాట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాసర్పంచ్ నరసింహారావు, పంచాయితీ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తూము నరసింహారావు. తల్లాడ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు కాలనీలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తా




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎం ఎల్ ఏ సూచనల మేరకు యైటింక్లైన్ కాలనీ లోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేసి ఆదర్శశీగా తీర్చిదిద్దుతామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 15 వ డివిజన్ సశీదర్శించి స్థానిక కార్పొరేటర్ బుర్ర శశికళ ముత్యాలు తో కలిసి కెకె నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.మురుగునీటి కాలువలో పూడిక తొలగింపుతో పాటు చెట్ల గుబుర్లను తొలగించే పనులను పర్యవేక్షించారు. పేరుకుపోయిన చెత్త తొలగించి వీధులను పరిశుభ్రం చేయించారు.పనుల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని డివిజన్లను సమాన దృష్టితో చూస్తూ ఎం ఎల్ ఏ నేతృత్వంలో తెలంగాణలో ఒక ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. చాలా కాలంగా ఈ డివిజన్ ను పట్టించుకోకపోవడంతో వెనుకబడి ఉందని అన్నారు.పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న అన్ని సమస్యలను మునిసిపల్ అధికారులు నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు.ఎం ఎల్ ఏ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించి రోడ్లు, కాలువలు, .మంచి నీరు, వీధి దీపాలు తదితర మౌళిక వసతులన్నీ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, శంకర్ నాయక్, చక్రపాణి , నాయకులు మారెల్లి రాజిరెడ్డి , అనుమ రాములు, శ్రీనివాస్ ,రాజేష్ , నగర పాలక సంస్థ ఇ ఇ గురువీర, వివిధ విభాగాల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత గా దామెర(అశోక్)ఆశయ్య



శంకరపట్నం/కరీంనగర్/మే 2 / అక్షరం న్యూస్ –: శంకరపట్నం మండలం అంబల్పూర్ గ్రామానికి చెందిన ఓదెల శ్రీనివాస్ చారి గుండెపోటుతో మరణించిగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి తన వంతు సహాయంగా దేవుని (అశోక్) ఆశయ్య, ఒకటో వార్డ్ సభ్యుడు 25 కిలోల బియ్యాని, 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం రాజు, గొల్లెని తిరుపతి, రావుల రవి, పాశం స్కైలాబ్ రెడ్డి, కాంతల మల్లారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలుమహిళల భద్రతపై అవగా హన

### నాగల్గిద్ది మండలంలో షీ టీమ్ ఆధ్వర్యం లో ఉపాధి కూలీలకు అవగాహన



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్/మే 2/అక్షరం న్యూస్ :ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్, అదనపుఎస్పీ చైతన్యరెడ్డి ఆదేశాల మేరకు సం గారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్గిద్ది మండల కేంద్రంలో శనివారం ఉపాధి హామీ కూలీల దగ్గర మహిళల భద్రత, బాలల రక్ష ణ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎ స్ఐ పూలభాయ్ మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్ బృందా లు నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. పితృస్వా మ్య వ్యవస్థ, లింగ వివక్ష, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, బాలల రక్ష ణచట్టాలు, మహిళల హక్కులు వంటి అం శాలపై అవగాహన కల్పించడంతో పాటు సై బర్ మోసాలు, ఫేక్ అకౌంట్లు, సోషల్ మీడి యా దుర్వినియోగం, ఆన్‌లైన్ వేధింపులపై అప్రమత్తంగాఉండాలనిసూచించారు.అను మానాస్పద ఘటనలుగమనించిన వెంటనే పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 100, 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సంగారె డ్డి షీ టీమ్ నంబర్ 8712656772ను విని యోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలోనాగల్గిద్ది పోలీస్ అధికారులు, జిల్లా షీ టీమ్ సిబ్బంది, నారాయణఖేడ్ డివిజన్ షిటీం ఇంచార్జ్ ఏఎస్ఐ తులసి రాం, కానిస్టే బుల్ చాంగుబాయి, గ్రామ ప్రజాప్రతినిధు లు, గ్రామ పెద్దలు గ్రామస్తులు,యువత, మ హిళలుఉపాధిహామీకూలీలుపాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ప్రతిష్ఠా మహోత్సవం



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ మే/02/ అక్షరం న్యూస్ –:

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రతిష్టా మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి అని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నేడు ఆదివారం స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు ఇప్పటికే ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 30న విగ్రహాల ఊరేగింపుతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. డప్పు చప్పుళ్ల మధ్య కోలాటాలు,శివసత్తుల నృత్యాలతో యాదవ సోదరులు గ్రామ వీధులలో ఉత్సాహంగా ఊరేగింపును నిర్వహించారు. ఈ ఊరేగింపు యాదవ వాడల మీదుగా సాగి గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది.మే 1న విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించి, మహిళలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాయంత్రం మల్లికార్జున స్వామి, బలిజ మేడలమ్మ,గొల్ల కేతమ్మ,గణపతి, నాగబంధం,నంది, హనుమాన్, శ్రీ రాధాకృష్ణ స్వామి విగ్రహాలకు గ్రామస్తులు తమ ఇళ్ల నుంచి బిందెలతో నీరు తీసుకువచ్చి జలాభిషేకం నిర్వహించడం విశేషం. శనివారంభార్యాభర్తలు జంటలుగా హోమాలు నిర్వహించారు. సాయంత్రం ఒగ్గు పూజారులచే మల్లికార్జున స్వామి ఒగ్గు కథను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు భారీగా హాజరై ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు.ఆదివారం ఉదయం 8:30 గంటలలోపు స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.అదే రోజు సాయంత్రం గ్రామంలోని ప్రతి ఇంటి నుండి బోనాలను సమర్పించే కార్యక్రమం నిర్వహించనున్నారు. కులాలకు అతీతంగా గ్రామస్తులంతా ఒకటిగా కలిసి ఈ పండుగను జరుపుకోవడం విశేషంగా నిలుస్తోంది.సోమవారం ఉదయం అగ్నిగుండాలు నిర్వహించనున్నారు. అనంతరం ఎల్లమ్మ బోనాలుతో ప్రతిష్టా మహోత్సవం ముగుస్తుంది.ఈ ప్రతిష్టా మహోత్సవానికి రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. గ్రామస్థుల సమిష్టి కృషితో నిర్వహిస్తున్న ఈ వేడుకలు ప్రాంతంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609